
Follow: @mahaadaily
09-12-2025

# మహా పత్రిక

ANN తెలుగు

మంగళవారం, హైదరాబాద్
సంపుటి- 22 సంచిక- 350 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## వికసిత్ భారత్ దిశగా తెలంగాణ

**గ్లోబల్ సమ్మిట్ ను ప్రారంభించిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ**

**హైదరాబాద్, మహా :** నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించిన గవర్నర్ మాట్లాడుతూ, వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ పటిష్టవంతమైన పాత్ర పోషించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కొత్త రాష్ట్రమైనా తెలంగాణ అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా

వివరాలు 2లో

టాప్ న్యూస్



### ఐఏఎస్ ఆమ్రపాలికి బిగ్ షాక్

- క్యాట్ ఉత్తర్వుల నిలిపివేత

02



### ఢిల్లీ హైకోర్టుకు ఎన్టీఆర్

- సోషల్‌మీడియా పోస్టులపై పిటిషన్

02



### భారత్‌లో స్టార్‌లింక్ సేవలు

- సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలు ఖరారుచేసిన మస్క్

02



03

### వందేమాతరానికి నెహ్రూ అన్యాయం

పార్లమెంట్ లో ప్రధాని మోదీ విమర్శలు



03

### నెహ్రూపై చర్చకు రెడీ


ప్రధాని మోదీకి ప్రియాంక సవాల్



03

### పుతిన్ భారత్ పర్యటనపై చైనా సానుకూల వ్యాఖ్యలు

రష్యా, భారత్ తో కలిసి పనిచేసేందుకు రెడీ



03

### బతికుండగానే తండ్రికి విగ్రహమా

కేటీఆర్ పై నెటిజన్ల విమర్శలు



# గ్లోబల్ సమ్మిట్ సూపర్ హిట్

- ఒక్కరోజే 2లక్షల కోట్ల పెట్టుబడులు
- సీఎం రేవంత్ విజన్ కు ప్రశంసలు
- లక్ష కోట్ల పెట్టుబడులు ప్రకటించిన ట్రంప్ టెక్నాలజీస్
- రూ. 25వేల కోట్ల పెట్టుబడులు ప్రకటించిన కరణ్ అదానీ .. 9వేల కోట్లతో అమర్ రాజా ప్లాంట్
- ప్రారంభించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..
- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ అడుగులు
- ఫ్యూచర్ సిటీ సూపర్.. మెగా ఇంటర్నేషనల్ ఫిలిం సిటీ కట్టొచ్చు- నాగార్జున
- యువ ముఖ్యమంత్రి అద్భుతాలు చేస్తున్నారు: కైలాస్ సత్యార్థి
- ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తెలంగాణను నిలుపుతాం - సీఎం రేవంత్ రెడ్డి
- గ్లోబల్ సమ్మిట్ కు వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు
- సమ్మిట్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, మెఘా కృష్ణారెడ్డి, కిరణ్, నాగార్జున,

**(హైదరాబాద్ -మహా)**

డిజిటల్ వెలుగు జిలుగులు.. టెక్నాలజీ మెరుపుల నడుమ తెలంగాణరైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 అట్టహాసంగా ప్రారంభమైంది. భారత్ ఫ్యూచర్ సిటీలో సదస్సును గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు సీఎం రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ,కర్నాటక డిప్యూటీ సీఎంలు భట్టి విక్రమార్క,




### అభివృద్ధిలో తెలంగాణ రైజింగ్

02

- చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో దూసుకెళ్తాం
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తెలంగాణ
- తెలంగాణ భవిష్యత్తు కోసం ప్రత్యేక రోడ్ మ్యాప్
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభ సభలో సీఎం రేవంత్ రెడ్డి

### తెలంగాణలో ట్రంప్ కంపెనీ రూ.లక్ష కోట్ల పెట్టుబడి



03

### భవిష్యత్తు కోసం ఎదురుచూడం... నిర్మిస్తాం

- "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం
- ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



03

## బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ

**ఈ రెండు మహా నగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయి**

**కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్**



**హైదరాబాద్, మహా:**దేశీయ ఐటీ ఎగుమతుల్లో బెంగళూరు 40 శాతం వాటా కలిగి ఉండగా, చిన్న రాష్ట్రమైనప్పటికీ తెలంగాణ కూడా గొప్ప వాటాను కలిగి ఉందని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025'లో ఆయన ప్రసంగించారు. అభివృద్ధి, పెట్టుబడుల విషయంలో బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ పడుతోందని డీకే శివకుమార్ అన్నారు. ఈ రెండు మహానగరాలు ప్రపంచంతో పోటీ పడుతున్నాయని

వివరాలు 2లో

## పెట్టుబడుల ఆకర్షణకు కాదు..

**మా విజన్ చెప్పేందుకు..**

**గ్లోబల్ సమ్మిట్ పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, మహా**

క్యూర్ , ప్యూర్, రేర్ మోడల్ తో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో మాట్టాడిన భట్టి.. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు. కేవలం పెట్టుబడులు ఆకర్షించడానికి సమ్మిట్ పెట్టలేదు.. మా విజన్ ఏంటో అందరికీ వివరించేందుకే దీనిని ఏర్పాటుచేశామన్నారు.

వివరాలు 2లో

## హైదరాబాద్ ఇండియా ఎకానమీ ఫిల్లర్

- ఐటీ, ఫార్మాలో టాప్ ప్లేస్
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, మహా**

హైదరాబాద్ దేశానికి అతిపెద్ద ఆర్థిక కేంద్రం అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను బిల్డ్ చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ లో మంత్రి మాట్లాడారు. హైదరాబాద్ కేవలం స్టేట్ క్యాపిటల్ కాదని.. ఇండియా ఎకానమీకి పిల్లర్ అని ఈ సందర్భంగా అన్నారు. రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని.. కేంద్రం

వివరాలు 2లో

## తెలంగాణకు కేంద్రం బిగ్ షాక్

- వరంగల్ ఎయిర్ పోర్ట్ కు మెలికలు
- కొత్తగూడెం, మహబూబ్ నగర్‌లలో విమానాశ్రయాలు అసాధ్యం.
- నిజామాబాద్‌కు రెడ్ సిగ్నల్
- పార్లమెంట్‌లో కేంద్రం కీలక ప్రకటన.



**హైదరాబాద్, మహా.** తెలంగాణలో నూతన విమానాశ్రయాల ఏర్పాటు, ఉన్నవాటి అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక ప్రకటన చేసింది. రాజ్యసభలో ఎంపీలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పౌర విమానయాన

వివరాలు 3లో



వివరాలు 2లో

### రెండేళ్ల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలం

- గ్లోబల్ సమ్మిట్ కాదు "గోబెల్స్ సమ్మిట్"
- మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

## తెలంగాణలో రేవంత్ అద్భుతాలు

**నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి**

వివరాలు 2లో



# ఐఏఎస్ ఆమ్రపాలికి బిగ్ షాక్

### క్యాట్ ఉత్తర్వుల నిలిపివేత

**హైదరాబాద్, మహా :** ఐఏఎస్ అధికారి ఆమ్రపాలికి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. ఆమ్రపాలిని తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు ధర్మాసనం తాజాగా స్టే విధించింది. క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా ఆమ్రపాలి తరఫు న్యాయవాదిని ఆదేశించింది. ఈ క్రమంలో తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది. ఐఏఎస్ హరికిరణ్‌తో స్వాపింగ్‌లో భాగంగా ఆమ్రపాలిని క్యాట్ తెలంగాణకు కేటాయించింది. ఈ క్రమంలో క్యాట్ ఉత్తర్వులను డీఓపీటీ మళ్లీ హైకోర్టులో అప్పీల్ చేసింది. ఈ సందర్భంగా ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదు అని వాదించింది. హరికిరణ్ రిజర్వ్ కేటగిరీ కాబట్టి ఆయనతో ఆమ్రపాలికి స్వాపింగ్ వర్తించదు అని తెలిపింది. ఈ క్రమంలో తాజాగా క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

# గ్లోబల్ సమ్మిట్ సూపర్ హిట్

మొదటిపేజీ తరువాయి

డీకే శివకుమార్ పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులతో పాటు ప్రముఖ నటుడు అక్కినేని నాగార్జున, మెఘా కృష్ణారెడ్డి, రామోజీ గ్రూప్ సీఎండీ కిరణ్, వివిధ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. రంగారెడ్డి జిల్లా కందుకూరులోని ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాల విస్తీర్ణంలో ఈ సదస్సు ప్రారంభం కాగా, 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి తదితరులు పాల్గొనగా, తొలిరోజే తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తాయి.

**ఆరంభం అదుర్స్**

గ్లోబల్ సమ్మిట్ అట్టహాసంగా ప్రారంభం కాగా, తెలంగాణను దేశంలో ముందువరుసలో నిలపాలన్న సీఎం రేవంత్ తపన అడుగడుగునా కనిపించింది. కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా బలంగా దేశం ముందు చాటారు. తెలంగాణ రైజింగ్ థీమ్‌పై ప్రభుత్వం రూపొందించిన సరికొత్త పాటను ఆవిష్కరించారు. గ్లోబల్ సమ్మిట్ వేదికగా 'తెలంగాణ రైజింగ్..స్టేట్ ఈజ్ సో షైనింగ్.. ద ఫ్యూచర్ ఈజ్ బిల్డింగ్..' అంటూ సాగే పాటను ప్రదర్శించారు.

**పెట్టుబడుల సునామీ**

తెలంగాణ రైజింగ్ తొలిరోజే పెట్టబడుల వెల్లువ సాగింది. తొలిరోజే 2లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని ట్రంప్ మీడియా టెక్నాలజీస్ డైరెక్టర్ ఎరిక్ ప్రకటించారు. గ్లోబల్ సమ్మింట్ లో మాట్లాడిన ఎరిక్.. తెలంగాణలో



వచ్చే పదేళ్లలో రూ. లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నామని వెల్లడించారు. తెలంగాణ విజన్‌ను ఈ సమ్మిట్ ప్రతిబింబిస్తోందని ప్రముఖ పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ కుమారుడు, ఏపి సెజ్ ఎండీ కరణ్ గౌతమ్ అదానీ కొనియాడారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన ప్రసంగిస్తూ.. తెలంగాణలో ఇప్పటికే అదానీ గ్రూప్ పెట్టుబడులు పెట్టిందని అన్నారు. గ్రీన్ డేటా సెంటర్స్, రెన్యువబుల్ ఎనర్జీలో ఇప్పటికే పెట్టుబడులు పెడుతున్నామని వెల్లడించారు. సిమెంట్ రంగంలో కూడా అదానీ గ్రూప్ పెట్టుబడులు పెడుతోందన్నారు. ఆత్మనిర్భర్ భారత్ అభియాన్‌లో భాగంగా అదానీ గ్రూప్ తెలంగాణలో డిఫెన్స్, ఏరోస్పేస్ పార్క్‌ను ఏర్పాటు చేసిందని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా యూఏవీ టెక్నాలజీ హైదరాబాద్‌లో రూపొందిస్తున్నామని వెల్లడించారు. తెలంగాణలో రూ.25వేల కోట్లతో 48 మెగావాట్ల గ్రీన్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. లాజిస్టిక్స్‌లో తెలంగాణ రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా నిలిపేందుకు అదానీ గ్రూప్ ప్రయత్నిస్తోందని కరణ్ అదానీ అన్నారు. రూ.9వేల కోట్ల పెట్టబడులు పెట్టనున్నట్లు అమర్ రాజా బ్యాటరీస్ అధినేత గల్లా జయదేవ్ ప్రకటించారు. ఫ్యూచర్ సిటీలో కొత్త జూపార్క్ కు వంతార టీమ్‌తో ఎంఓయు చేసుకున్నారు. విద్యుత్ రంగంలో మైహోం భారీ పెట్టుబడులకు ముందుకువచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీ కండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

**యువ ముఖ్యమంత్రి అద్భుతాలు చేస్తున్నారు: కైలాస్ సత్యార్థి**

గాంధీ, నెహ్రూ మార్గంలో రేవంత్ రెడ్డి పాలన నడుస్తోందని ప్రముఖ బాలల హక్కుల ఉద్యమకారుడు, నోబెల్ బహుమతి గ్రహిత కైలాష్ సత్యార్థి అన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రత్యేక విజన్ దిశగా ముందుకు వెళ్తోందని ఈ గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని అన్నారు. యువ ముఖ్యమంత్రి అద్భుతాలు చేశారని విద్యాప్రమాణాలు పెంచేందుకు కృషిచేస్తున్నారని చెప్పారు.




# వికసిత్ భారత్ దిశగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు. ఈ సదస్సులో పాల్గొంటున్న విదేశీ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, మీడియా ప్రతినిధులకు స్వాగతం పలికారు. ఈ సదస్సు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మలుపు తిప్పుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. 2047 నాటికి తెలంగాణ మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతుందనే నమ్మకం ఉందన్నారు.

# హైదరాబాద్ ఇండియా ఎకానమీ ఫిల్లర్

మొదటిపేజీ తరువాయి



గోల్ వికసిత్ భారత్ అని.. అందులో రాష్ట్రాల పాత్ర కీలకమని అన్నారు. అన్ని రాష్ట్రాలు పాత్రతోనే వికసిత్ భారత్ సాధ్య అవుతుందన్నారు. ఈ సమ్మిట్ కు మోదీ ఇచ్చిన సందేశం ఇది అని తెలిపారు. హైదరాబాద్ ఐటీ, ఫార్మా లో టాప్ ప్లేస్ లో ఉందన్నారు . మొబైల్ మ్యానిఫ్యాక్చరింగ్ ఇండియా రెండో ప్లేస్ లో ఉందన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా కేంద్రం ముందుకెళ్తోందని అన్నారు. అందులో భాగంగా నేషనల్ హైవేలను 65 శాతం పెంచామని తెలిపారు.



# ఢిల్లీ హైకోర్టుకు ఎన్టీఆర్

### సోషల్‌మీడియా పోస్టులపై పిటిషన్

**ఢిల్లీ, మహా**

ప్రముఖ సినీనటుడు ఎన్టీఆర్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తన వ్యక్తిగత హక్కులకు భంగం కలిగించేలా సోషల్‌మీడియాలో కొందరు వ్యవహరిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా సోమవారం విచారణ జరిపారు. ఎన్టీఆర్ వ్యక్తిగత ప్రతిష్ఠ, హక్కులకు భంగం కలిగించేలా సోషల్‌మీడియా, ఇకామర్స్ వేదికలుగా అనేక పోస్టులు వైరల్ అవుతున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ తరపు న్యాయవాది జె.సాయిదీపక్ ఈ సందర్భంగా న్యాయస్థానాన్ని కోరారు. పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన న్యాయస్థానం.. 2021 ఐటీ చట్టం ప్రకారం సదరు ఖాతాలపై విచారణ జరిపి మూడు రోజుల్లోగా చర్యలు సోషల్‌మీడియా సంస్థలను ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబరు 22కు వాయిదా వేసింది.

# తెలంగాణలో ట్రంప్ కంపెనీ రూ.లక్ష కోట్ల పెట్టుబడి

**హైదరాబాద్, మహా**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ఘనంగా ప్రారంభమయ్యింది. ఈ సదస్సుకు ఏకంగా 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మొదటిరోజునే రాష్ట్రానికి రూ.1.88 లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చాయి. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్‌తో సహా పలు రంగాల్లో వివిధ కంపెనీలతో ప్రభుత్వం ఈ ఒప్పందాలు కుదుర్చుకుంది. ఈ సదస్సులో ట్రంప్ మీడియా టెక్నాలజీస్ సంస్థ డైరెక్టర్ ఎరిక్ చేసిన ప్రకటన అందరి దృష్టిని ఆకర్షించింది. వచ్చే పదేళ్లలో ఫ్యూచర్ సిటీలో, తెలంగాణలోని ఇతర ప్రాంతాల్లో రూ.లక్ష కోట్లు పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటన చేయడం చర్చనీయాంశమైంది.

**ట్రంప్ కంపెనీ బ్యాక్ గ్రౌండ్ ఇదీ**

ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ కార్పోరేషన్ లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రివోకబుల్ ట్రస్ట్‌కు 52 శాతం షేర్ ఉంది. ఈ ట్రస్టు కింద మరికొన్ని సంస్థలు కూడా ఉన్నాయి. ఫ్లోరిడాలో



ఉన్న సరసోటాలో ఆ కంపెనీ ప్రధాన కార్యాలయం ఉంది. అక్కడి నుంచే ఇది కార్యకలాపాలు నిర్వహిస్తోంది. అంతేకాదు ట్రంప్ తరచుగా పోస్టులు పెట్టే ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫామ్‌ను కూడా ఈ కంపెనీయే ఆపరేట్ చేస్తుంది. అయితే ఈ ట్రంప్ మీడియా టెక్నాలజీ గ్రూప్‌ను 2021లో స్థాపించారు. ఆ ఏడాది జనవరి 6న అమెరికా క్యాపిటల్ వద్ద జరిగిన అల్లర్ల తర్వాత ట్రంప్‌ను ఎక్స్, ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల నుంచి నిషేధించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తన మద్దతుదారులతో సంభాషించేందుకు ట్రంప్ తన సొంత వేదిక అవసరాన్ని గుర్తుంచి ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్‌ను ఏర్పాటు చేశారు. ఈ కంపెనీ.. డిజిటల్ వరల్డ్ అక్విజిషన్ కార్పొరేషన్ అనే స్పెషల్ పర్పస్ అక్విజిషన్ కంపెనీ తో వీలినమైన తర్వాత 2024 మార్చిన 26న నాస్డాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో డీజేటీ అనే టిక్కర్ గుర్తుతో పబ్లిక్‌గా లిస్ట్ చేయబడింది. అయితే ఈ సంస్థ ఇప్పటిదాకా లాభదాయకతను నమోదు చేయలేదు. ఇది ప్రధానంగా ఆదాయం కోసం ప్రకటనలు, సబ్‌స్క్రిప్షన్‌లపై ఆధారపడాలని యోచిస్తోంది. అయితే టీఎంటీజీ సోషల్ మీడియాకు మించి తన సేవలను మరింత విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో వార్తలు, వినోదం, అలాగే పాడ్‌కాస్ట్‌లపై దృష్టి సారించి ఒక ఆన్‌లైన్ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌ను తీసుకురావాలని భావిస్తోంది. ఇప్పుడు ఈ సంస్థ రాబోయే పదేళ్లలో తెలంగాణలో రూ.లక్ష కోట్ల పెట్టుబడులు పెట్టామని ప్రకటించింది. దీంతో రాష్ట్రంలో కూడా ఈ కంపెనీకి సంబంధించిన సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# తెలంగాణలో రేవంత్ అద్భుతాలు

### నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి



**హైదరాబాద్, మహా :** తెలంగాణ యువ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అద్భుతాలు చేశారని.. గ్లోబల్ సమ్మిట్ సక్సెస్ అయిందని నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి అన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు ఆయన హాజరయ్యారు. రేవంత్ 20 లక్షల మంది రైతుల రుణాలు మాఫీ చేశారని.. మహిళలు, బాలికలకు ఉచిత ప్రయాణం కల్పించడం గొప్పవిషయమని చెప్పారు. తెలంగాణలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నారని కొనియాడారు. విజన్ తెలంగాణ సక్సెస్ కావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. 2034 వరకు 1 ట్రిలియన్ డాలర్ ఎకానమీ సాధ్యమేనని అన్నారు. నెహ్రూ, గాంధీజీల ఆశయ సాధనకు సీఎం రేవంత్ కృషి చేస్తున్నారని కొనియాడారు.

# అభివృద్ధిలో తెలంగాణ రైజింగ్









- చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తితో దూసుకెళ్తాం
- 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థికవ్యవస్థగా తెలంగాణ
- తెలంగాణ భవిష్యత్తు కోసం ప్రత్యేక రోడ్ మ్యాప్
- తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ప్రారంభ సభలో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మహా :**

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చదిద్దడానికి తమ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. అందులో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కూడా ఒకటని వివరించారు. తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తసుకెళ్లనున్నామని చెప్పారు. అతి త్వరలో భారత దేశ జీడీపీలో తెలంగాణది 10 శాతం ఉండేలా అభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని చెప్పారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ భవిష్యత్ దిశానిర్దేశాన్ని ప్రస్తావిస్తూ, రాష్ట్రాన్ని 2047 నాటికి దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన, ప్రపంచస్థాయిలో ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం భారతీయ నేతలు రూపొందించిన రాజ్యాంగం నుండి ప్రేరణ పొందినట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ''తెలంగాణ భవిష్యత్తు కోసం మేము ప్రత్యేక రోడ్ మ్యాప్‌ను రూపొందించాము. తెలంగాణ ప్రజలు ప్రత్యేక రాష్ట్రం కోసం పదేళ్లుగా పోరాడారు. 2014లో ఈ కల సాకారం అయింది'' అన్నారు. ''తెలంగాణ రైజింగ్2047 దార్శనికతకు ఈ సమ్మిట్ బీజం వేసింది. ప్రజల ఆలోచనలు, అభిప్రాయాలను స్వీకరించి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, నిపుణుల సహాయం తీసుకొని ఈ విజన్ రూపొందించాం'' అన్నారు. ఈ సందర్భంగా, తెలంగాణను 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టారు. ప్రస్తుతం దేశంలో తెలంగాణ జనాభా 2.9% ఉండగా, దేశ జీడీపీలో 5% వాటాను ఇస్తున్నప్పటికీ, 2047 నాటికి 10% వాటా అందించాలనే దృఢ సంకల్పం ఉన్నదని చెప్పారు. తెలంగాణ అభివృద్ధి కోసం కొత్త మోడల్‌ను తీసుకువచ్చారు. రాష్ట్రాన్ని కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ (కోర్), రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీ (రేర్) గా విభజించి భవిష్యత్తు లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్‌లో 20 సంవత్సరాల్లో సాధించిన వృద్ధి, పెట్టుబడుల అనుభవం తెలంగాణకు మార్గదర్శకమని పేర్కొన్న ఆయన, చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి ప్రేరణ పొందినట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్ విజన్ కోసం మద్దతు ఇవ్వాలని, భాగస్వామ్యంగా ఉండాలని సమ్మిట్ కు వచ్చిన ప్రతినిధులను, వ్యాపారవేత్తలను, నిపుణులను, దౌత్యవేత్తలను, ప్రభుత్వ అధికారులు, పెట్టుబడిదారులను సీఎం ఆహ్వానించారు.

**ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా**

తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 2014లో శ్రీమతి సోనియా గాంధీతోపాటు నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందని తెలిపారు. భారతదేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని చెప్పారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

### అదృష్టంగా భావిస్తున్నా

**ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపారవేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9% జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5% వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు.**



# బెంగళూరుతో హైదరాబాద్ నగరం పోటీ


మొదటిపేజీ తరువాయి

ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్ తరానికి ఏం కావాలో తెలంగాణ ప్రభుత్వం ఆలోచన చేసిందని ఆయన ప్రశంసించారు. తెలంగాణ రాష్ట్రం, దక్షిణ భారతదేశ అభివృద్ధికి కర్ణాటక సహకరిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఐటీ ఎగుమతుల్లో తెలంగాణ రాష్ట్రం కూడా గణనీయమైన వాటాను కలిగి ఉందని అన్నారు. కాలిఫోర్నియా వంటి ప్రపంచస్థాయి నగరాల్లో 13 లక్షల మంది భారతీయ ఇంజినీర్లు పనిచేస్తున్నారని ఆయన వెల్లడించారు. ముఖ్యమంత్రిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న రేవంత్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి మరింత దృఢంగా నిలదొక్కుకోవాలన్న ఉద్దేశంతో తాను ఈ సదస్సుకు వచ్చానని ఆయన పేర్కొన్నారు.

# భారత్‌లో స్టార్‌లింక్ సేవలు

### సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలు ఖరారుచేసిన మస్క్

**హైదరాబాద్, మహా :** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సేవలు భారత్‌లోకి రానున్నాయి. మన దేశంలోని టెలికాం సంస్థలైన జియో, ఎయిర్‌టెల్‌తో ఇప్పటికే స్టార్‌లింక్ ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. త్వరలోనే భారత్‌లో స్టార్‌లింక్ కమర్షియల్ సేవలు అందించనుంది. ఈ మేరకు ఆ సంస్థ నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ ధరలను వెల్లడించింది. స్టార్‌లింక్ ఇండియా వెబ్‌సైట్‌లో దీనికి సంబంధించిన వివరాలు పొందుపర్చారు. స్టార్‌లింక్ సేవలు పొందాలంటే రెసిడెన్షియల్ వినియోగదారులు నెలకు రూ.8600 చెల్లించాలి. హార్డ్‌వేర్ కిట్‌కు అదనంగా రూ.34 వేలు చెల్లించాలి. ఈ ప్యాకేజీలో శాటిలైట్ డిష్, వైఫై రౌటర్, మౌంటింగ్ స్టాండ్, పవర్ అడాప్టర్, కేబుల్స్‌తో కూడిన ప్లగ్ అండ్ ప్లే కిట్‌ను కస్టమర్లకు ఇవ్వనున్నారు. ఈ ప్లాన్‌తో అపరిమిత డేటాతో సహా 30 రోజుల పాటు ఫ్రీ ట్రయల్స్ సదుపాయం ఉంటుంది. 99.9 శాతం కంటే ఎక్కువ నెట్‌వర్క్ అప్‌టైమ్‌తో ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పుడు కూడా ఇంటర్నెట్ సేవలు క్రమంగా అందుబాటులో ఉంటాయి. కస్టమర్లు దీన్ని కొనుగోలు చేసిన వెంటనే ప్లగ్ ఇన్ చేసి సేవలు ప్రారంభించుకోవచ్చు.



# వందేమాతరానికి నెహ్రూ అన్యాయం

**పార్లమెంట్ లో ప్రధాని మోదీ విమర్శలు**

**ఢిల్లీ, మహా :** వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ, జవహర్ లాల్ నెహ్రూ 'అన్యాయం' చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అన్నారని తెలిపారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు పార్లమెంటులో జరిగిన ప్రత్యేక చర్చను మోదీ ప్రారంభించారు. వందేమాతర గీతానికి ఉన్న ఘన చరిత్ర, వలసపాలనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ప్రజల్లో రగిలించిన దేశభక్తి స్ఫూర్తిని వివరించారు. వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోదీ గుర్తుచేశారు. దేశభక్తులను జైళ్లలోకి నెట్టేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు.



# నెహ్రూపై చర్చకు రెడీ

**ప్రధాని మోదీకి ప్రియాంక సవాల్**

**ఢిల్లీ, మహా :** దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పై పదేపదే ప్రధానమంత్రి, బీజేపీ విమర్శలు చేస్తుండటంపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ తీవ్రంగా స్పందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఎన్నేళ్లుగా పదవిలో కొనసాగుతున్నారో దాదాపు అన్నేళ్లపాటు దేశ స్వాతంత్ర్య కోసం జవహర్ లాల్ నెహ్రూ జైలు జీవితం గడిపారని గుర్తుచేశారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పార్లమెంటులో సోమవారంనాడు జరిగిన ప్రత్యేక చర్చలో ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. 'ప్రధానమంత్రి 12 ఏళ్లుగా పదవిలో ఉన్నారు. జవహర్‌లాల్ నెహ్రూ సైతం దేశ స్వాతంత్ర్యం కోసం దాదాపు అన్నే ఏళ్లు జైలులో గడిపారు. ఆ తర్వాత 17 ఏళ్లు ప్రధానమంత్రిగా నెహ్రూ సేవలందించారు. మీరు ఆయనపై చాలా విమర్శలు చేశారు. కానీ ఆయన (నెహ్రూ) భారత అంతరిక్ష పరిశోధనా సంస్థను ప్రారంభించకుంటే మీరు మంగళ్‌యాన్ చేపట్టి ఉండేవారు కాదు. ఆయన డీఆర్‌డీఓ ఏర్పాటు చేయకుంటే తేజస్‌లు ఉండేవి కావు. ఆయన ఐఐటీలు, ఐఐఎంలు ఏర్పాటు చేసి ఉండకుంటే ఐటీలో మనం ముందుకు వెళ్లగలిగే వాళ్లం కాదు. ఏఐఐఎంఎస్ ఏర్పాటు చేయకుంటే ఉంటే కరోనా సవాళ్లను ఎలా ఎదుర్కొని ఉండేవాళ్లం? పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈదేశం కోసం జీవించారు. దేశ సేవలోనే కన్నుమూశారు' అని ప్రియాంక అన్నారు. వందేమాతరం కోసం 10 గంటల సేపు చర్చ జరపాలని మనం అనుకున్నట్టే దీనిపై కూడా ఒక సమయం డిసైడ్ చేసుకుందాం. మీరెంత సేపు కోరుకుంటే అంతసేపు డిబేట్ చేసేందుకు మేము సిద్ధం. ఇందిర, రాజీవ్, ఆనువంశిక రాజకీయాలు, నెహ్రూ పొరపాట్లు... ఇలా అన్ని ఫిర్యాదులపైనా ప్రజలు తెలుసుకునేలా చర్చించి...ఇక మళ్లీ మళ్లీ చర్చించాల్సిన అవసరం లేకుండా దానికి ముగింపు చెబుదాం' అని ప్రియాంక సూచించారు.

# తెలంగాణకు కేంద్రం బిగ్ షాక్

- **వరంగల్ ఎయిర్ పోర్ట్ కు మెలికలు**
- *** కొత్తగూడెం, మహబూబ్ నగర్‌లలో విమానాశ్రయాలు అసాధ్యం.**
- *** నిజామాబాద్‌కు రెడ్ సిగ్నల్**
- *** పార్లమెంట్‌లో కేంద్రం కీలక ప్రకటన.**



**హైదరాబాద్, మహా.** తెలంగాణలో నూతన విమానాశ్రయాల ఏర్పాటు, ఉన్నవాటి అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ వేదికగా కీలక ప్రకటన చేసింది. రాజ్యసభలో ఎంపీలు అడిగిన ప్రశ్నలకు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మొహోల్ లిఖితపూర్వక సమాధానమిస్తూ.. రాష్ట్రంలోని పలు జిల్లాల విమానాశ్రయ ప్రతిపాదనలపై స్పష్టతనిచ్చారు. ఈ ప్రకటన కొన్ని జిల్లాలకు ఊరటనివ్వగా, మరికొన్ని జిల్లాల ఆశలపై నీళ్లు చల్లింది.

**వరంగల్ ఎయిర్‌పోర్ట్...భూమి ఇస్తేనే పనులు****

చారిత్రక వరంగల్ మామునూరు విమానాశ్రయం పునరుద్ధరణకు ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సిద్ధంగా ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. అయితే, ఎయిర్‌పోర్ట్ రన్‌వే విస్తరణకు, ఇతర అభివృద్ధి పనులకు అదనంగా 253 ఎకరాల భూమి అవసరమని తెలిపారు. ఈ భూమిని రాష్ట్ర ప్రభుత్వం సేకరించి, తమకు అప్పగిస్తేనే పనులు ముందుకు సాగుతాయని కేంద్రం స్పష్టం చేసింది. దీంతో వరంగల్ విమానాశ్రయం విషయంలో బంతి ఇప్పుడు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం కోర్టులోనే ఉంది.

**కొత్తగూడెం, మహబూబ్ నగర్: ఇక రావు**

పారిశ్రామికంగా, వాణిజ్యపరంగా అభివృద్ధి చెందుతున్న కొత్తగూడెం, మహబూబ్ నగర్ జిల్లాలకు మాత్రం కేంద్రం ప్రకటన గట్టి షాక్ ఇచ్చింది. ఈ జిల్లాల్లో గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన స్థలాలు సాంకేతికంగా అనుకూలంగా లేవని కేంద్రం తేల్చి చెప్పింది. ప్రీఫిజిబిలిటీ అధ్యయనంలో ఈ ప్రాంతాలు విమానాశ్రయ నిర్మాణానికి, విమానాల రాకపోకలకు ఏమాత్రం సౌకర్యంగా లేవని తేలడంతో, ఇప్పట్లో అక్కడ ఎయిర్‌పోర్ట్‌లు వచ్చే అవకాశం లేనట్లేనని స్పష్టమైంది. ఇక నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లిలో విమానాశ్రయ ఏర్పాటుకు సాంకేతికంగా అవకాశం ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అనేక సవాళ్లు ఉన్నాయని కేంద్రం పేర్కొంది. అక్కడ ఎయిర్‌పోర్ట్ నిర్మించాలంటే అనేక అడ్డంకులను తొలగించాల్సి ఉందని, ముఖ్యంగా రక్షణ శాఖ నుంచి నిరభ్యంతర పత్రం తప్పనిసరి అని తెలిపింది. పెద్దపల్లి జిల్లాలో ప్రతిపాదిత విమానాశ్రయంపై అధ్యయనం ఇంకా పూర్తి కాలేదని సమాచారం. మొత్తానికి కేంద్రం తాజా ప్రకటనతో తెలంగాణలోని ప్రతిపాదిత విమానాశ్రయాల భవిష్యత్తుపై ఒక స్పష్టత వచ్చింది. వరంగల్ మినహా మిగిలిన చోట్ల విమాన సేవలు అందుబాటులోకి రావడానికి ఇంకా చాలా సమయం పట్టేలా కనిపిస్తోంది.

# రెండేళ్ల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలం

**గ్లోబల్ సమ్మిట్ కాదు "గోబెల్స్ సమ్మిట్"**
**మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్**



**హైదరాబాద్, మహా**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు మొండి చేయి చూపిందని, పాలన పూర్తిగా ఆగమాగంగా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పూర్తిస్థాయి రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని... నిరూపించలేకపోతే రాజీనామాకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రెండేళ్ల పాలన అనేది ప్రభుత్వ పనితీరుకు గీటురాయిలాంటిదని, కానీ ఈ ప్రభుత్వం నిస్సారంగా, నిరర్థకంగా మిగిలిపోయిందని హరీశ్ రావు దుయ్యబట్టారు. "ఈ రెండేళ్లలో ఆత్మస్తుతి, పరనింద తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదు. మా ప్రభుత్వం రాగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు తెచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా దర్బార్ కూడా ఇప్పుడు అమలు కావడం లేదు. కేసీఆర్ తెచ్చిన మెట్రో రైలు, ఫార్మా సిటీ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేయడం మినహా వీరేమీ చేయలేదు" అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఆరోపించారు. గ్లోబల్ సమ్మిట్‌ను "గోబెల్స్ సమ్మిట్" అని ఎద్దేవా చేశారు. "గతంలో దావోస్ వెళ్లి డొల్ల కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రేవంత్ నవ్వులపాలయ్యారు. ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న భూమి, ఫార్మా సిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమి బీఆర్ఎస్ హయాంలో సమీకరించినదే. అందులో రేవంత్ చెమట చుక్క కూడా లేదు" అని అన్నారు. కేసీఆర్ యువత ఉద్యోగాల కోసం ఆలోచిస్తే, రేవంత్ ఆ భూములను తన అనుయాయులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. రెండో ఏడాది పాలన "పెనంలోంచి పొయ్యిలో పడినట్లు ఉంది" అని, మూడో ఏడాది ఏమవుతుందో చూడాలని వ్యాఖ్యానించారు.

# బతికుండగానే తండ్రికి విగ్రహమా

**కేటీఆర్ పై నెటిజన్ల విమర్శలు**

**హైదరాబాద్, మహా**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం ఎక్స్ వేదికగా కేసీఆర్ ఏఐ ఫోటో పోస్ట్ చేయగా సోషల్ మీడియాలో ఇది వైరల్ అయింది. అయితే బతికి ఉండగానే తండ్రికి విగ్రహం పెట్టడం ఏంటంటూ నెటిజన్స్ మండిపడ్డారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ కూడా తీవ్రంగా స్పందించింది. "బతికి ఉండగానే తండ్రికి విగ్రహం పెట్టిన కేటీఆర్.. సీఎం పదవి కోసం కేసీఆర్‌ను కడతేర్చాలని డిసైడ్ అయినట్టున్నాడు" అంటూ తీవ్ర విమర్శలు చేసింది. మరోవైపు బీఆర్ఎస్ కార్యకర్తలు కేసీఆర్ విగ్రహం వద్ద ఉన్న కుక్కను చూపి.. కొండను చూసి కుక్క మొరిగితే కొండకు చేటా..? అంటూ కామెంట్లుచేస్తున్నారు. కేసీఆర్ ఏఐ విగ్రహం సోషల్ మీడియాలో పెద్ద రచ్చకు కారణమైంది. కేసీఆర్ ఔన్నత్యాన్ని చాటేలా.. కేటీఆర్ పోస్ట్ చేశాననుకుంటే అది మరో రకంగా రివర్స్ అయింది.



## పుతిన్ భారత్ పర్యటనపై చైనా సానుకూల వ్యాఖ్యలు

**రష్యా, భారత్ తో కలిసి పనిచేసేందుకు రెడీ**

**హైదరాబాద్, మహా**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్ పర్యటనపై చైనా సానుకూలంగా స్పందించింది. భారత్, రష్యా, చైనాలు గ్లోబల్ సౌత్‌లో ముఖ్యమైన భాగమని పేర్కొంది. ఈ మూడు దేశాల మధ్య ఉన్న సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, సుస్థిరత కోసం దోహదపడతాయని వ్యాఖ్యానించింది. రష్యా, భారత్‌లతో కలిసి పనిచేయడానికి చైనా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.




# డ్రైన్ ల నిర్మాణం తర్వాతే రోడ్డు పనులు చేపట్టాలి

- **ఆక్రమణలను తొలగించి రోడ్లు వెయ్యాలి**
- **ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు తీరుపై అసంతృప్తి**
- **బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**వరంగల్ మహా;**

డ్రైన్ ల నిర్మాణం తర్వాతే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో గ్రీవెన్స్ ముగిసిన అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశం లో కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేశారు.

**ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ**

27 వ డివిజన్ లోని అబ్బాని కుంట ను సందర్శించిన నేపథ్యంలో వేసిన రోడ్డుపైనే మళ్లీ రోడ్డు వేస్తున్నారని ఇలా చేయడం సరికాదని ,రోడ్డు ను విస్తరించి, డ్రైన్ ను నిర్మించి, ఆక్రమణ లను తొలగించి రోడ్డు వేస్తున్నామని, అవసరం లేని ప్రాంతాల్లో రోడ్డును వేయవద్దని రోడ్డు ఉండగా రోడ్డు వేయాలని ప్రపోజల్ వస్తే అట్టి అంశాన్ని ప్రత్యేకంగా నమోదు చేయాలని ఇలాంటి పరిస్థితులు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని అధికారులకు సూచిస్తూ ముఖ్యంగా అవసరం మేరకే పనులను చేపట్టాలని రూ.30 కోట్ల వరకు బడ్జెట్ లో అవకాశం ఉందని, రూ.450 కోట్లకు అనుమతులు ఇచ్చామని 10 సం.ల తర్వాత కూడా ప్రభుత్వం అట్టి పనుల తీరును సమీక్షించే అవకాశం ఉంటుందని రోడ్డు వేసే ముందు డ్రైన్ నిర్మించేలా చూడాలని దీని వల్ల ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంటుందని, కొత్త ప్రాంతాల్లో రోడ్డు వేయాల్సిన పరిస్థితి వస్తే ముందుగా డ్రైన్ నిర్మించాలని దీనివల్ల మార్జిన్ లు సెట్ అవుతాయని టెండర్ అగ్రిమెంట్ లు పూర్తయినా అక్కడ రోడ్డు అవసరం లేదు అనిపిస్తే పనులు మొదలు పెట్టకూడదని ఇటీవల కౌన్సిల్ లో సుమారు రూ. 100 120 కోట్ల పనులకు టెండర్ పిలవాలని నిర్ణయించడం జరిగిందని అవసరం మేరకే టెండర్ లు పిలవాలని అవసరం లేకపోతే నిలిపివేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.

టౌన్ ప్లానింగ్ కు సంబంధించి హియరింగ్ లు ముగిసాయని ఎందుకు ఆర్డర్లు ఇవ్వలేదని గత వారం ముగిసిన హియరింగ్ లకు కూడా ఇప్పటివరకు ఆర్డర్లు ఇవ్వలేదని కమిషనర్ అసహనం వ్యక్తం చేస్తూ వెంటనే ఆర్డర్లు అందజేయాలని కమిషనర్ సిటీ ప్లానర్ కు సూచించారు.

ఈ కార్యక్రమం లో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, ఈ ఈ లు సంతోష్ బాబు, మహేందర్, మాధవి లత, ఏ సి పి లు ఖలీల్, ప్రశాంత్, రజిత, ఎర్షాద్, తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు కోసం ఎదురుచూడం... నిర్మిస్తాం

- **"ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం**
- **ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**



**హైదరాబాద్, మహా :** భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా... దానిని మనం నిర్మించాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మేం వేసే ప్రతి అడుగు చేసే ఆలోచన భావితరాల ఆశయాలు, అవసరాలకు అనుగుణంగా "రేపటి తెలంగాణ" కోసమే అని వివరించారు. "ఫీనిక్స్" పక్షి స్ఫూర్తితో ఇన్నోవేషన్, హ్యూమన్ క్యాపిటల్, సస్టైనబులిటీ, గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డెస్టినేషన్ గా తెలంగాణను మార్చాలనే లక్ష్యంతోనే "తెలంగాణ రైజింగ్"కు శ్రీకారం చుట్టామన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఎదురవుతున్న ఎకనామిక్ రీ అలైన్‌మెంట్స్, టెక్నలాజికల్ డిస్రప్షన్, క్లైమేట్ అన్‌సెర్టెనిటీ లాంటి సవాళ్లను అవకాశాలుగా మార్చుకొని 2047 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చేందుకు దార్శనికతతో కూడిన అడుగులు వేస్తున్నామన్నారు. ఈ ప్రయాణంలో తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో తమ ప్రభుత్వం వేసిన తొలి అడుగు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025" అని అన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్, ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్, ఏఐ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ, అడ్వాన్స్డ్ ఐటీఐలు, ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులం, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, లైఫ్ సైన్సెస్ హబ్ "వన్ బయో", సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ క్వాంటం టెక్నాలజీ లాంటి విప్లవాత్మక అడుగులు ప్రపంచపటంలో "తెలంగాణ"ను ప్రత్యేకంగా నిలుపుతాయన్నారు. రేపటి కోసం, భవిష్యత్ తరాలకు భరోసాగా తెలంగాణతో కలిసి భవిష్యత్తును నిర్మించేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, నిపుణులకు మంత్రి ఆహ్వానం పలికారు.




## కేవికే గడ్డిపల్లిలో పోషక వరి సాగుపై అవగాహన

**డి.ఆర్.ఆర్–48 (దాన్ - 48)**
**బయోఫోర్టిఫైడ్ వరి విత్తనాలు రైతులకు పంపిణీ.**

**సూర్యాపేట జిల్లా మహా**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో సోమవారం జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ ఆధ్వర్యంలో బయోఫోర్టిఫైడ్ వరి పంటపై ఏర్పాటు చేసిన సామూహిక ప్రదర్శన క్షేత్రాల కార్యక్రమంలో భాగంగా గడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో రైతులకు డి.ఆర్.ఆర్-48 (దాన్-48) బయోఫోర్టిఫైడ్ వరి విత్తనాలను కే.వీ.కే శాస్త్రవేత్తలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడిన కే. వి. కే శాస్త్రవేత్త ఎ.కిరణ్ మాట్లాడుతూ డి.ఆర్.ఆర్-48 సన్నగింజ రకం, 135-140 రోజుల వ్యవధి జింక్ 23.3 పిపిఎమ్ తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (జిI-51.1) కలిగిన పౌష్టిక వరి రకం అని తెలిపారు. ఈ రకాన్ని భారత వరి పరిశోధన సంస్థ (ఐఐఆర్ఆర్) రాజేంద్రనగర్ అభివృద్ధి చేసిందని వివరించారు. ఇది ఎండాకు తెగులు తట్టుకునే జన్యువులు కలిగి ఉండటం వల్ల రైతులకు ఆదాయం పెరుగుతుందని చెప్పారు. రైతులకు విత్తనాలను పంపిణీ చేయడంతో పాటు పంటలో చీడపీడలు, తెగుళ్లు, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, రైతులకు సరైన సాగు పద్ధతులు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బయోఫోర్టిఫైడ్ వరి వినియోగం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కనిపించే పోషకాహార లోప సమస్యలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, సి. హేచ్. నరేష్, డి. ఆదర్శ్, ఎన్. సుగంధి మరియు 35 మంది రైతులు పాల్గొన్నారు.

# గుండెపోటుతో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ దుర్మరణం



**కరీంనగర్, మహా :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నఎర్రోజు దేవేందర్ (53) గుండెపోటు కారణంగా ఈరోజు (సోమవారంనాడు) మృతి చెందారు. హెడ్ కానిస్టేబుల్ దేవేందర్ ఈరోజు ఉదయం కరీంనగర్‌లోని గాంధీ చౌరస్తాలో మధ్యాహ్నం 12 గంటల వరకు ట్రాఫిక్ డ్యూటీలో పాల్గొన్నారు. డ్యూటీ ముగించుకుని ఇంటికి చేరుకున్న వెంటనే ఆయన ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. 1992లో ఏఆర్ కానిస్టేబుల్‌గా పోలీసు శాఖలో చేరిన దేవేందర్, ఆ తర్వాత సివిల్ పోలీసు కానిస్టేబుల్‌గా కన్వర్షన్ పొంది, ప్రస్తుతం హెడ్ కానిస్టేబుల్‌గా తన సేవలు అందిస్తున్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ ఘటనపై కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ఉన్న హెడ్ కానిస్టేబుల్ మృతి పట్ల ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. విషయం తెలిసిన వెంటనే ట్రాఫిక్ ఏసీపీ, సీఐలు, ఎస్ఐలు తదితర పోలీసు ఉన్నతాధికారులు ఆసుపత్రికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.



# రాష్ట్రస్థాయి చదరంగ పోటీల్లో అద్భుత ప్రదర్శన

**రాపిడ్,జూనియర్ విభాగంలో బహుమతులు, నగదును గెలుచుకున్న బాలురు**

**సూర్యాపేట జిల్లా మహా**

డాని చెస్ అకాడమీ హైదరాబాద్ కూకట్పల్లి వారు నిజాంపేట్ లో నిర్వహించిన రాష్ట్రస్థాయి చదరంగా పోటీల్లో సూర్యాపేట రాడికల్ చెస్ అకాడమీకి చెందిన మల్లికంటి హేమాన్షు ఓపెన్ క్యాటగిరి అండర్ సిక్స్ విభాగంలో మొదటి బహుమతి, జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతి 1200 రూపాయల క్యాష్ ప్రైస్, ఓపెన్ విభాగంలో బొడ్డు రితీష్ నందన్ అండర్ 7 మొదటి బహుమతి, జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి గెలుపొంది 1500 రూపాయలను గెలుచు కున్నారు. జూనియర్స్ విభాగంలో అండర్ నైన్ క్యాటగిరి లో జి జిగ్నేశ్ దేవ్ వర్మ ప్రథమ బహుమతిని గెలుపొందారని వారి కోచ్ ఎడవెల్లి అనిల్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరి విజయం పట్ల తల్లిదండ్రులు, తోటి క్రీడాకారులు అభినందనలు తెలియజేశారు.

# నిధులు - విధులపై అవగాహనతో సుపరిపాలన

**తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సమరం ఊపందుకుంది. రెండు రోజుల్లో మొదటి దశ ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తోంది రాష్ట్ర ఎన్నికల సంఘం. తెలిసినవారి మధ్య జరిగే ఈ ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారు. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో లక్షలు వెచ్చించి వేలం వేసి ఏకగ్రీవం అవడం, అమెరికా నుండి వచ్చి సర్పంచ్ పదవికి నామినేషన్ వేయడం, ఒకే పంచాయతీలో తల్లి బిడ్డలు,అన్న - చెల్లెలు, అత్త - కోడళ్ళు పోటీ పడడం, ఉన్నత ఉద్యోగాలకు రాజీనామా చేసి పంచాయతీ పోటీల్లో పాల్గొనడం వంటి సంఘటనలు చూస్తున్నాము. పోటీతత్వం పెరగడం ప్రజాసామ్యంలో మంచి విషయమే. పదవిమీద వ్యామొహమో, రాజకీయ రంగంలో తొలిఅడుగులు వేయాలనో, ఎలాగైనా గెలిచితీరలనే ఆసక్తేమో కానీ కొందరి అభ్యర్థుల ప్రచార శైలి భిన్నంగా ఉంటుంది. కొందరి అభ్యర్థుల ఎన్నికల హామీల ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి అనడంలో సందేహం లేదు. రాష్ట్ర జనాభాలో మూడో వంతు జనాభా చదువుకున్నవారే, హామీల సాధ్య అసాధ్యాలను పరిశీలించి, అభ్యర్థుల అర్హత, సామర్థ్యం, వ్యక్తిత్వంలాంటివి గమనించి, తెలంగాణ సమాజానికిగ్రామాల అభివృద్ధికి ఏం కావలన్నిధి విజ్ఞతతో ఆలోచించి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. అలాగే అభ్యర్థులు పోటీపడడం పాటు పంచాయతీరాజ్ వ్యవస్థ పై, విధులు , అధికారాలు, నిధులపై సమగ్ర అవగాహన ఉంటేనే గెలిచాక పాలన సుగమం అవుతుందనేది గమనించాలి. అలాగే అభ్యర్థులు తమ ప్రచారంలో భాగంగా ప్రజలకు కూడా వీటిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.**

గ్రామ ప్రథమ పౌరుడి విధులలో, గ్రామపంచాయతీ ప్రథమ పౌరుడిగా గ్రామంలో సూపరిపాలన అందించడం, త్రాగునీటి, పారిశుధ్యం ,రోడ్లు,విద్యుదీకరణ వంటి కనీస అవసర సేవల నిర్వహణ, గ్రామసభకు అధ్యక్షత వహించిసభలను విజయవంతం చేయడం, గ్రామ సభలో తీసుకున్న నిర్ణయాలను అమలుపర్చడం, పన్నుల సేకరణ, నూతన ఆదాయవనరులను సృష్టించడం, గ్రామ అభివృద్ధి పనుల నిర్వహణ, గ్రామీణ పేదరిక నిర్మూలన, ఉద్యోగ అవకాశాల కల్పన, గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించడం, కేంద్ర రాష్ట్ర నిధులను మరియు గ్రామానికి పన్నులు ఇతరత్రా ఆదాయాన్ని గ్రామ అభివృద్ధికి ఉపయోగించడం, ప్రజల సంక్షేమానికి తీసుకోవాల్సిన నిర్ణయాలు, ప్రజల మధ్య స్నేహభావన్ని పెంపొందించి గ్రామంలో శాంతియుత వాతావరణ నెలకొల్పడం, గ్రామీణ వనరులను మరియు నిధులను సమర్థవంతంగా వాడుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడం, గ్రామ రికార్డులను, లెక్కలను నిర్వహించడం. గ్రామంలో విద్య వైద్య సదుపాయాలను పర్యవేక్షించడం, పథకాల అమలులో,అభివృద్ధిలో విధులు నిర్వహించే ప్రభుత్వ ఉద్యోగులతో సమన్వయంగా ఉండి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడపాలి. కేంద్రంగ్రామ పంచాయతీలకు పథకాల ద్వారా జమ అయిన మరియు ఖర్చులలో పారదర్శక ప్రదర్శించడానికి ప్రవేశ పెట్టిన ఇ గ్రామ్ స్వరాజ్ పోర్టల్, మేరి పంచయాత్ యాప్ లపై ప్రజల్లో అవగాహన కల్పించాలి. పోటీలో ఉన్న అభ్యర్థులకు ప్రథమ పౌరుడి విధులు, అధికారాల పై అవగాహన ఉండాల్సిన అవసరం ఉంది.



అలాగే గ్రామ పంచాయతీ నిధుల విషయానికొస్తే గ్రామపంచాయతీలకు నిధులు ప్రధానంగా గ్రామ పంచాయితీ పన్నుల, ఇతర భవనాలు, మార్కెట్ యార్డు, సంతలు అద్దెకు ఇవ్వడం ద్వారా వచ్చే స్వియ ఆదాయం మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే నిధులనుండి వస్తాయి. 15వ ఆర్థిక సంఘం ప్రకారం కేంద్ర ప్రభుత్వం 202122 నుండి 2025 26 వరకు ప్రతి సంవత్సరం రెండు విడుతలుగా(మొదటి విడుత జూన్ లో, రెండవ విడత అక్టోబర్ లో)పంచాయతీలకు నిధులను విడుదల చేస్తుంది. వీటిలో 85 శాతం గ్రామాలకు,10 శాతం మండల పంచాయతీలకు, 5 శాతం జిల్లా పంచాయతీలకు వాడుకుంటారు. అందులో జీతభత్యాలు గాక 11వ షెడ్యూల్లో పొందుపరిచిన 29 అంశాల నిర్వహణకు అన్ టైడ్ ఫండ్ రూపంలో అందితే, అత్యవసర అవసరాలకు త్రాగినీటి సరఫరాకు, పారిశుధ్య నిర్వహణకు టైడ్ ఫండ్ రూపంలో విడుదల చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం 202122 నుండి 202526 కాలానికి 7201 కోట్లను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తే అందులో ఈ ఆర్థిక సంవత్సరానికి 202526 కు గాను 1477కోట్లుగా కేటాయించింది. రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్లో నిధులను కేటాయిస్తూ రాష్ట్ర ఆర్థిక సంఘం సిఫార్సులు మేరకు అవసరాలకనుగుణంగా విడుదల చేస్తుంది. వీటితో పాటు రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్, జల్ జీవన మిషన్,మహాత్మ గాంధీ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్,నేషనల్ హెల్త్ మిషన్ , ప్రధాన మంత్రి గ్రామిన్ అవాస్ యోజన వంటి పథకాలతో కొన్ని నిధులు అందుతాయి.నిధులపై అవగాహనఉంటే నేవాటిని దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేసుకోవచ్చు.

**ఉత్తమ గ్రామాలకు ఇచ్చే అవార్డులు:-**


భారత ప్రభుత్వ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, జాతీయ పంచాయతీ అవార్డులనుఉత్తమ గ్రామాలకు ప్రతి సంవత్సరం ప్రధానం చేస్తుంది. ఇది సూచించిన ముఖ్యమైన అంశాలలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకునే గ్రామపంచాయతీలకు ర్యాంకింగ్ ఇస్తుంది. ఇందులో పేదరిక నిర్మూలన, మెరుగైన జీవన విధానం, ఆరోగ్యకర గ్రామ పంచాయతీ , పిల్లల హక్కులు, విద్య, వైద్యం మరియు మహిళల రక్షణ, సాధికారత, త్రాగు నీటి మరియు పారిశుధ్య నిర్వహణ, స్థిరమైన మౌలిక సదుపాయాలు కల్పన, గ్రామ పంచాయతీల సామాజిక సురక్షిత, ప్రజలకు అందించే సుపరిపాలన అనే 9 అంశాలను ప్రామాణికంగా తీసుకుంటూ మెరుగైన ప్రగతిని సాధించిన గ్రామ పంచాయతీలకు జాతీయ పంచాయతీ అవార్డులను ఇస్తారు. పైన పేర్కొన్న అంశాలలో ప్రతి అంశంలో ప్రథమస్థానంలో నిలిచిన 3 గ్రామ పంచాయతీలకు దీన్దయాల్ ఉపాధ్యాయ పంచాయత్సతత్ వికాస్ పురస్కార్ ను అందిస్తుంది. పై 9 అంశాలలో అత్యుత్తమ పనితీరు కనబర్చిన 3 గ్రామ పంచాయతీలకు, 3 మండల పంచాయతీలకు,3 జిల్లా పంచాయతీలకు నానాజీ దేశముఖ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కార్ నుఅందిస్తుంది. ఇవే కాక కొన్ని ప్రత్యేక విభాగలలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి వాడకం, ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకాన్ని ప్రోత్సహిస్తూ పునరుత్పాదక ఇంధన వనరులను వాడి గ్రామాన్ని కర్బణ రహితంగా చేయడంలో కృషి చేసిన గ్రామాలకు క్లైమేట్ యాక్షన్ స్పెషల్ పంచయత్ అవార్డు, సొంత వనరులతో గ్రామ ఆదాయాన్ని పెంచే గ్రామ పంచయాతిలకు ఆత్మనిర్భన్ పంచాయత్ స్పెషల్ అవార్డు, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో సంస్థాగత సహకారం అందించే గ్రామ పంచాయతీలకు గ్రామ్ పంచాయత్ఠాంత నిర్మాన్ సర్వోత్తమ్ సంతాన్ పురస్కార్ అవార్డులుప్రతి సంవత్సరం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం రోజున ప్రధాన చేస్తారు.

2025 సంవత్సరం జాతీయ ప్రత్యేక అవార్డుల విభాగంలో తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలోని యాచారం మండలం "మల్" గ్రామపంచాయతీ 67 లక్షలు వారాంతం జరిగే పశువుల సంత నిర్వహణ ద్వారా, 3.75 లక్షలు షాపింగ్ కాంప్లెక్స్ అద్దెల ద్వారా , విద్యుదీకరణ , పారిశుధ్య పన్నుల ద్వారా మొత్తంగా 3200 జనాభా కు తలసరి ఆదాయంగా సుమారు 2954 రూపాయలు స్వియఆదాయాన్ని సమకూర్చి దేశం లోనే ప్రథమ స్థానంలో నిలుస్తూ ఆత్మనిర్భన్ పంచాయత్ స్పెషల్ అవార్డు 2025కు ఎంపికైంది. ఇదే స్ఫూర్తితో ఎన్నికల్లో గెలుపు కోసం పోటీ పడిన్నట్టుగానే గెలిచిన తరువాత తమ పంచాయతీలను ఉత్తమంగా తీర్చిదిద్ది దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేడంలో పోటీ పడాలి. ప్రజలు కూడా డబ్బు, మందు వంటి తాత్కాలిక ప్రయోజనాలకు ఆకర్షణ కాకుండా ఐదు సంవత్సరాలు గ్రామ భవిష్యత్తుకు విధులు సక్రమంగా నిర్వర్తించే, నిధులను సమర్థంగా ఉపయోగించే, గ్రామ అభివృద్ధికి పాటుపడే అర్హత గల నాయకత్వాన్ని ఎన్నుకోవాలనే ఆలోచన చేయాలి. అప్పుడే దేశానికి సంపూర్ణ గ్రామీణ స్వరాజ్యం దక్కుతుంది.

**బైరబోయిన వెంకటేశ్వర్లు**

# తెలంగాణ నూతన కిరీటం..ఫ్యూచర్ సిటీ

హైదరాబాద్ అంటే ఒకప్పుడు చార్మినార్, ఆ తర్వాత హైటెక్ సిటీ. కానీ ఇప్పుడు ప్రపంచం మారుతోంది. ఆ వేగాన్ని అందిపుచ్చుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం వేస్తున్న విప్లవాత్మక అడుగు పేరే "ఫ్యూచర్ సిటీ". హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌ల తర్వాత ముచ్చర్ల కేంద్రంగా నిర్మిస్తున్న ఈ 'నాలుగో నగరం' కేవలం భవనాల సముదాయం కాదు. ఇది ప్రకృతి, సాంకేతికత, మరియు మానవ నైపుణ్యాల అద్భుత కలయిక. కృత్రిమ మేధ (ఏఐ) రాజధానిగా, ప్రపంచ స్థాయి క్రీడా ప్రాంగణంగా, ఆరోగ్య పర్యాటక కేంద్రంగా, మరియు కాలుష్య రహిత నగరంగా ఇది రూపుదిద్దుకుంటోంది.



**ఫ్యూచర్ సిటీ .. సరికొత్త నగరం**

**ప్ర: అసలు ఈ 'ఫ్యూచర్ సిటీ' అంటే ఏమిటి?**

జ: ఇది హైదరాబాద్ విస్తరణలో భాగంగా ముచ్చర్ల ప్రాంతంలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'నాలుగో నగరం'.

* ప్ర: దీనిని నాలుగో నగరం అని ఎందుకు పిలుస్తున్నారు?

**జ:** పాతబస్తీ (మొదటిది), సికింద్రాబాద్ (రెండవది), సైబరాబాద్ (మూడవది) తర్వాత అంతర్జాతీయ ప్రమాణాలతో వస్తున్న నాలుగవ మెగా సిటీ ఇదే.

**ప్ర: ఈ ప్రాజెక్ట్ ప్రధాన ఉద్దేశ్యం ఏమిటి?**

**జ:** హైదరాబాద్‌పై రద్దీని తగ్గించి, నగరాన్ని దక్షిణ దిశగా విస్తరించి, కాలుష్య రహితమైన ప్రపంచ స్థాయి నగరాన్ని నిర్మించడం.

కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికత

***ప్ర: ఫ్యూచర్ సిటీలో 'ఏఐ సిటీ' ప్రత్యేకత ఏమిటి?**

**జ:** సుమారు 200 ఎకరాల్లో కేవలం కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పరిశోధనలు మరియు కంపెనీల కోసం ప్రత్యేక జోన్‌ను కేటాయించారు.

***ప్ర: హైదరాబాద్‌ను 'ఏఐ క్యాపిటల్'గా ఎలా మారుస్తారు?**

**జ:** ప్రపంచంలోని టాప్ టెక్ కంపెనీల డేటా సెంటర్లు, రీసెర్చ్ ల్యాబ్‌లు ఇక్కడే ఏర్పాటయ్యేలా ప్రోత్సహించడం ద్వారా.

***ప్ర: ఏయే అంతర్జాతీయ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి?**

**జ:** గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి దిగ్గజ కంపెనీలు తమ కార్యకలాపాలను ఇక్కడ విస్తరించే ఆలోచనలో ఉన్నాయి.

**యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ**

***ప్ర: 'యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ' ఎక్కడ వస్తోంది?**

**జ:** ఫ్యూచర్ సిటీ నడిబొడ్డున 57 ఎకరాల విస్తీర్ణంలో దీనిని నిర్మిస్తున్నారు.

***ప్ర: ఈ యూనివర్సిటీ ఛైర్మన్ ఎవరు?**

**జ:** ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా దీనికి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు.

**హెల్త్ టూరిజం హబ్**

వెయ్యి ఎకరాల్లో ప్రపంచ స్థాయి ఆసుపత్రులను నిర్మించి, విదేశీయులు కూడా ఇక్కడికి వచ్చి వైద్యం చేయించుకునేలా హెల్త్ టూరిజం హబ్ తీర్చిదిద్దుతున్నారు.

**ప్ర: స్పోర్ట్స్ హబ్ ప్రత్యేకతలు ఏమిటి?**

**జ:** అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం, గోల్ఫ్ కోర్సు, మరియు ఒలింపిక్ స్థాయి క్రీడా మైదానాలు ఇక్కడ రాబోతున్నాయి.

* ప్ర: 'నెట్ జీరో సిటీ' అంటే ఏమిటి?

**జ:** నగరం నుండి వెలువడే కాలుష్యం (కార్బన్ ఉద్గారాలు) పూర్తిగా సున్నా ఉండేలా ప్లాన్ చేయడం.

***ప్ర: పచ్చదనం కోసం ఏం చేస్తున్నారు?**

**జ:** కాంక్రీట్ భవనాలే కాకుండా, 50 శాతానికి పైగా భూమిని పార్కులు, చెరువులు, పచ్చదనం కోసమే కేటాయిస్తున్నారు.

* ప్ర: నైట్ లైఫ్ (రాత్రి జీవనం) ఎలా ఉంటుంది?

**జ:** 24 గంటలు పనిచేసే జోన్లు, నైట్ సఫారీలు, మరియు వినోద కేంద్రాలతో నగరం రాత్రి కూడా కళకళలాడుతుంది.

* ప్ర: నివాసానికి ఎలాంటి ఇళ్లు దొరుకుతాయి?

**జ:** ఆకాశహర్మ్యాలు (స్కై స్క్రాపర్స్), విలాసవంతమైన విల్లాలు, మరియు సామాన్యులకు అందుబాటులో ఉండే స్మార్ట్ ఇళ్లు ఉంటాయి.

**తెలంగాణ జీడీపీ రెట్టింపు**

**ప్ర: ఈ ప్రాజెక్ట్ వల్ల రియల్ ఎస్టేట్ పరిస్థితి ఎలా ఉంది?**

**జ:** ముచ్చర్ల, మహేశ్వరం ప్రాంతాల్లో భూముల ధరలు ఇప్పటికే భారీగా పెరిగాయి.

***ప్ర: పెట్టుబడులు ఎలా సేకరిస్తున్నారు?**

**జ:** ప్రభుత్వ మరియు ప్రైవేట్ భాగస్వామ్యం (పీపీపీ) పద్ధతిలో వేల కోట్ల పెట్టుబడులను ఆహ్వానిస్తున్నారు.

***ప్ర: ఇది ఎప్పటికి పూర్తవుతుంది?**

**జ:** 2028 నాటికి మొదటి దశను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని లక్ష్యం.

***ప్ర: ఉపాధి అవకాశాలు ఎన్ని ఉండొచ్చు?**

**జ:** రాబోయే పదేళ్లలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సుమారు 20 లక్షల మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.

***ప్ర: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇది ఎలా తోడ్పడుతుంది?**

**జ:** తెలంగాణ జీడీపీని రెట్టింపు చేయడంలో ఫ్యూచర్ సిటీ కీలక పాత్ర పోషిస్తుంది.

***ప్ర: ఇది తెలంగాణ ముఖచిత్రాన్ని ఎలా మారుస్తుంది?**

**జ:** తెలంగాణను ప్రపంచ పటంలో టెక్నాలజీ మరియు స్కిల్ క్యాపిటల్‌గా నిలబెడుతుంది.

**స్పాంజ్ సిటీ కాన్సెప్ట్**

***ప్ర: భారీ వర్షా లు వస్తే వరద ముంపు భయం ఉందా?**

**జ:** లేదు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకిపోయేలా చేసే 'స్పాంజ్ సిటీ' కాన్సెప్ట్‌తో రోడ్లు మరియు పార్కులను నిర్మిస్తున్నారు.

***ప్ర: వేసవిలో ఉష్ణోగ్రతలు తగ్గించడానికి ఏం చేస్తారు?**

**జ:** ఎత్తైన భవనాల మధ్య గాలి ధారాళంగా వీచేలా డిజైన్ చేయడం (విండ్ టన్నెల్ ఎఫెక్ట్) 'వర్టికల్ గార్డెన్స్' (భవనాల గోడలకే మొక్కలు పెంచడం) ద్వారా వేడిని తగ్గిస్తారు.

***ప్ర: నీటి శుద్ధి (రీసైక్లింగ్) వ్యవస్థ ఎలా ఉంటుంది?**

**జ:** వాడిన నీటిని 100 శాతం శుద్ధి చేసి, ఆ నీటినే పార్కులకు మరియు పరిశ్రమలకు తిరిగి వాడేలా 'జీరో లిక్విడ్ డిశ్చార్జ్' విధానం ఉంటుంది.

***ప్ర: సినిమా షూటింగులకు ఇక్కడ అవకాశం ఉందా?**

**జ:** హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్ స్టూడియోలు, అధునాతన షూటింగ్ లొకేషన్లు ఇక్కడ రాబోతున్నాయి.

***ప్ర: మన సంస్కృతి, కళలకు చోటు దక్కుతుందా?**

**జ:** తెలంగాణ కళారూపాలను ప్రదర్శించడానికి అంతర్జాతీయ స్థాయి 'కల్చరల్ సెంటర్' (సాంస్కృతిక కేంద్రం) మరియు మ్యూజియంలను నిర్మిస్తారు.

***ప్ర: షాపింగ్ మాల్స్ ప్రత్యేకత ఏమిటి?**

**జ:** ప్రపంచంలోని అతిపెద్ద బ్రాండ్లు ఉండే 'గ్లోబల్ హై స్ట్రీట్' మార్కెట్లు ఇక్కడ ఉంటాయి. దుబాయ్ షాపింగ్ ఫెస్టివల్ తరహాలో ఇక్కడ కూడా ఉత్సవాలు జరుగుతాయి.

***ప్ర: వృద్ధులకు (సీనియర్ సిటిజన్స్) ప్రత్యేక సౌకర్యాలు ఉంటాయా?**

**జ:** అవును, వారి కోసం ప్రత్యేకమైన 'రిటైర్మెంట్ కమ్యూనిటీలు', పార్కులు మరియు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉంటాయి.

***ప్ర: వీధి వ్యాపారులకు స్థలం ఉంటుందా?**

**జ:** రోడ్ల మీద కాకుండా, వారికోసం ప్రత్యేకంగా కేటాయించిన 'వెండింగ్ జోన్ల'లో మాత్రమే విక్రయాలు జరుపుకునేలా ప్రణాళిక ఉంది.

***పెట్టుబడి, ఆర్థిక లాభాలు***

***ప్ర: చిన్న పెట్టుబడిదారులు ఇందులో భాగం కావొచ్చా?**

**జ:** అవును, రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్స్ ద్వారా సామాన్యులు కూడా చిన్న మొత్తాల్లో కమర్షియల్ భవనాల్లో పెట్టుబడి పెట్టవచ్చు.

***ప్ర: హైదరాబాద్ పశ్చిమ భాగానికి (హైటెక్ సిటీ) దీనివల్ల నష్టమా?**

**జ:** నష్టం కాదు, కానీ రద్దీ తగ్గుతుంది. రెండు నగరాలు (ట్విన్ సిటీస్) ఒకదానికొకటి పోటీగా కాకుండా, ఒకదానికొకటి సహకరించుకుంటూ అభివృద్ధి చెందుతాయి.

***ప్ర: బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఇక్కడ వస్తాయా?**

**జ:** గుజరాత్ గిఫ్ట్ సిటీ తరహాలో ఇక్కడ భారీ 'ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్' నిర్మించే ప్లాన్ ఉంది.

***ప్ర: మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక రాయితీలు ఉంటాయా?**

**జ:** 'వీహబ్' ను ఇక్కడ మరింత విస్తరించి, మహిళలు స్థాపించే స్టార్టప్‌లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తారు.

**తిరుగులేని నగరం**

***ప్ర: అమరావతికి, ఫ్యూచర్ సిటీకి తేడా ఏంటి?**

**జ:** అమరావతి పరిపాలనా రాజధాని అయితే, ఫ్యూచర్ సిటీ ఆర్థిక మరియు సాంకేతిక రాజధాని

***ప్ర: బెంగళూరుతో పోలిస్తే మనకు ఉన్న అడ్వాంటేజ్ ఏంటి?**

**జ:** బెంగళూరులో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువ. ఫ్యూచర్ సిటీని ముందుగానే ప్లాన్ చేసి కడుతున్నారు కాబట్టి ఇక్కడ ట్రాఫిక్ చిక్కులు ఉండవు.

***ప్ర: గ్లోబల్ సమ్మిట్ వల్ల స్థానిక హోటల్ రంగానికి లాభమా?**

**జ:** సదస్సు సమయంలో వేల మంది విదేశీ ప్రతినిధులు వస్తారు కాబట్టి హోటళ్లు, క్యాబ్స్ మరియు పర్యాటక రంగానికి భారీ ఆదాయం వస్తుంది.

***ప్ర: ఇది పర్యాటకులను ఎలా ఆకర్షిస్తుంది?**

**జ:** ప్రపంచంలోనే ఎత్తైన 'స్కై డెక్' (నగరాన్ని పైనుండి చూసే వేదిక) మానవ నిర్మిత సరస్సులు ఇక్కడ పర్యాటకులకు కనువిందు చేస్తాయి.

***ప్ర: ఫ్యూచర్ సిటీ లోకల్ కనెక్టివిటీకి ఏం చేస్తున్నారు?**

**జ:** నగరం లోపల నడవడానికి మరియు సైకిల్ తొక్కడానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ 'వాక్ టు వర్క్' (నడిచి ఆఫీసు వెళ్లడం) సంస్కృతిని తెస్తున్నారు.

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ అనేది తెలంగాణ యువత భవిష్యత్తుకు ఒక 'భరోసా'. పెట్టుబడిదారులకు 'సువర్ణావకాశం'. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలబెట్టే 'బ్రహ్మాస్త్రం'.

**కృత్రిమ మేధ నుండి ఆరోగ్య విప్లవం వరకు... మహా ప్రణాళిక**

**(గడల నరసింహారావు, సీనియర్ జర్నలిస్ట్, ఖమ్మం.)**



# బిజెపి మండలాధ్యక్షుడి మృతికి కారకులైన దోషులను అరెస్టు చేయాలి

**హంతకులను కాపాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్ వ్యవహార శైలిపై మండిపడిన బిజెపి**

**నిందితులను వెంటనే అరెస్టు చేయని పక్షంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడిస్తాం**

**బిజెపి మంచిర్యాలజిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్ వెళ్ళడి**

**బెల్లంపల్లి, మహా**: వేమనపల్లి మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైన దోషులను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదని నిందితులు క్షేత్రస్థాయి లో తిరుగుతున్నా పోలీసులు మాత్రం అరెస్టు చేయకుండా నిర్లక్ష్యం వహించ డం ఎంత వరకు సమంజసమని ఇలా గే కొనసాగితే బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయాన్ని ముట్టడించేందుకు సైతం వెనకాడబోమని బిజెపి మంచిర్యాల జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్ స్పష్టంచేశారు. సోమవారంనాడు బెల్లంపల్లి పట్టణంలోని టేకుల బస్తి బెల్లం పల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయంలో ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు రాజకీయ కక్షతో బిజెపి మండల అధ్యక్షుడు ఏట మధుకర్ కు ఆత్మహత్య చేసుకునేందుకు ఉసిగొలిపిన వైనంను వివరిస్తూ ఆత్మహత్య సూసైడ్ నోట్ ను రాసిన ప్పటికీ పోలీసులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తూ కాలం గడపడం ఎంతవరకు సబబని నిందితులను వెంటనే అరెస్టు చేసి పోలీసు శాఖ తమ నిజాయితీని నిరూపించుకోవాలని సవాల్ విసిరా రు. చట్టం అందరికీ ఒకే విధంగా వర్తి స్తుందని ప్రభుత్వం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులను చూసి చూడనట్లు వ్యవహరించడం పోలీసు లకు తగదని హితవుపలికారు. తగదని హితవు పలికారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా కొనసాగుతున్న గడ్డం వినోద్ హత్యకు కారకులైన వారిని కాపాడేందుకే ప్రయత్నించడం ఇకనైనా మానుకొని ప్రజా సంక్షేమానికి పాటుపడాలని దోషులను వెంటనే అరెస్టు చేసేలా పోలీసులపై ఒత్తిడి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు.బిజెపినాయకులు వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైన కాంగ్రెస్ పార్టీ నాయకులకు హైకోర్టు బెయిలు నిరాకరించడంతో క్షేత్రస్థాయి లో ప్రజల్లోనే బయట తిరుగుతున్నా నిందితులను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడం లేదో తెలపాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్ డిమాండ్ చేశారు.ఏట మధుకర్ ఆత్మ హత్యకు కారణం వేమనపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రుద్రబట్ల సంతోష్,గాలి మధు,చింత క్రింది కమ ల లేనని సూసైడ్ నోటు రాసి చనిపో యినా స్థానిక పోలీసులు అరెస్టు చేయడం లేదని, హైకోర్టు వారి బెయిల్ పిటి షన్ ను కొట్టివేసినా బయట బాహాటంగా తిరుగుతున్నా ఎందుకు అరెస్టు చేయడం లేదని నిందితులు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారి కావడంతో స్థానిక ఎమ్మెల్యే వారికి పరోక్షంగా అండదండలు అందిస్తూ అరెస్టు చేయకుండా పోలీసు శాఖపై ఒత్తిడి తెస్తున్నారని స్పష్టం అవుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ గతంలో చెన్నూరు ఎమ్మెల్యే గా ఉండగా దుర్గం శివ రామ్ ను హత్య చేయించారని, ప్రస్తుతం బెల్లంపల్లి ఎమ్మెల్యేగా కొనసాగుతూ అదే నిందితులు ఏట మధుకర్ ఆత్మహత్య చేసుకునేందుకు ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు.ఇప్పటికైనా పోలీసులు వారిని అరెస్టు చేయక పోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయా న్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజక వర్గ కన్వీనర్ రాచర్ల సంతోష్, పట్టణ అధ్యక్షురాలు ధార కళ్యాణి, లీగల్ సెల్ కన్వీనర్ గోలి శ్రీనివాస్, కాసిపేట మండల అధ్యక్షుడు సూరం కుమార్, భీమిని మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ, నెన్నల మండల అధ్యక్షుడు అంగడి శేఖర్, మహిళా మోర్చా నాయకురాలు గొమాస కమల తదితర నాయకులు పాల్గొన్నారు.

# సాత్నాల మండలంలో శ్రీనివాస రెడ్డి పర్యటన

**సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ప్రచారం**

**గ్రామపంచాయితీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వెల్లడి**



**ఆదిలాబాద్ మహా :** గ్రామపంచాయితీలు అభివృద్ధి చెందాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సాత్నాల మండలంలో పర్యటించారు, మండంలోని గ్రామపంచాయితీల సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సాత్నాల మండంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు మాంగుర్లలో సట్ల ప్రతాప్, సుందరగిరిలో కమలాబాయి,సాంగ్వి (జీ) లో ఆత్రం నగేష్ , మారుగూడ లో కుమ్ర చంద్రకాంత్ దుబ్బగూడ లో టేకం ముఖేష్, న్యూ రాంపూర్ లో గడ్డం వేణుగోపాల్ రెడ్డి , ఖారలో ఆర్ ఎస్ జంగు, దౌనలో లక్ష్మీబాయి మోహన్, మేడిగూడ (ఆర్) లో మడపాసి సీమ శ్యాంసుందర్ , జామినిలో పెందూర్ ఇస్తారి, కాన్స మేడిగూడ లో చిన్నక్క, సయిద్ పూర్ లో పెందూర్ అశ్విని రాజేశ్వర్,తోయిగూడ లో అనిత ప్రవీణ్ చౌహాన్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.గ్రామపంచాయితీల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అండదండలతో గ్రామాలన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. అన్ని గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ బలపరచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకోవాలని అందరు విజయం కోసం కృషి చేయాలని కోరారు. ఎప్పుడు ఎలాంటి అవసరమొచ్చినా తాను అండగా ఉంటానని అందరం కలిసి గ్రామాల సమస్యలను పరిష్కరించుకొని అభివృద్ధి దిశగా పయనింప చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో గిమ్మ సంతోష్ రావు, కలాల శ్రీనివాస్, ఆవుల వెంకన్న, రాంకుమార్ ఇమ్రాన్ , అల్చెట్టి నాగన్న, ఎంఏ షకీల్, శ్యాంరావు, సంటెన్న, రవీందర్, అవినాష్ ,తమ్మల చందు , రవీందర్ రెడ్డి, చంద్రషావు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారులకు శిక్షణ




**ఆదిలాబాద్ మహా :** మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం జడ్పీ సమావేశ మందిరంలో రెండవ, మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో స్టేజి 2 రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రెండవ విడత లోని ఆదిలాబాద్ గ్రామీణం, మావల, బేలా, జైనథ్, సాత్నాల, భోరాజ్, తాంసీ, భీంపూర్, మూడవ విడత లోని బోథ్, సోనాల, బజార్హత్నూర్, నేరడిగొండ, గుడిహత్నూర్, తలమడుగు మండలాల స్టేజ్-2 అధికారులు ప్రతి అంశాన్ని క్షున్నంగా పర్యవేక్షించాలని అన్నారు. ఎన్నికల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్, ఉప సర్పంచ్ ఎన్నిక నిర్వహణ పూర్తి చేసి ఫలితాలు టీ పోల్ పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. నిర్ణీత ప్రొఫార్మాల ప్రకారం ప్రక్రియ పూర్తి చేసి రెసెప్షన్ కేంద్రంలో అందజేసే బాధ్యత రిటర్నింగ్ అధికారులదేనని వివరించారు. అదేవిధంగా పోలింగ్ కేంద్రాలను పరిశీలించడం, అభ్యర్థుల మోడల్ కోడ్ అఫ్ కండక్ట్ నిబంధనల పరిశీలన, ఖర్చుల వివరాలు నమోదు, పోలింగ్ మెటీరియల్, బ్యాలెట్, ఇతర సంబంధిత అంశాలను పర్యవేక్షించాల్సిన బాధ్యత వారిదేదని తెలిపారు. ఈ నెల 14 వ తేదీన రెండవ విడత పోలింగ్, 17 న మూడవ విడత పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో జాగ్రత్తలు వహించాలని, పోలింగ్ కేంద్రాలకు నంబరింగ్ వేయాలని, ఎక్కువ వార్డులు ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ల ద్వారా ఓటర్లకు సమాచారం తెలియజేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలను ఒక రోజు ముందే సందర్శించి విద్యుత్, మరుగుదొడ్డి, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు చూసుకోవాలన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి 18 రకాల గుర్తింపు పత్రాలు ఉన్నాయని, వాటిని ఏదైన ఒక గుర్తింపు కార్డు తమ వెంట తీసుకురావాలని ఓటర్లకు తెలియజేయాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, జిల్లా శిక్షణ నోడల్ అధికారి మనోహర్, డీపీఓ రమేష్, డిఎల్పీఓ ఫణీందర్, మాస్టర్ ట్రైనర్ లక్ష్మణ్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డీ.సీ.పీ. భాస్కర్**

**మంచిర్యాల, మహా :** ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మంచిర్యాల డీ.సీ.పీ. భాస్కర్ పేర్కొన్నారు. సోమవారం రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని సున్నిత, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ తో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు, పట్టణ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి ఒత్తిడులు, బెదిరింపులు లేకుండా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని డీసీపీ ప్రజలను ప్రోత్సహించారు. గ్రామాల్లో ఎవరికైనా ఎన్నికల ప్రచారం చేయడానికి పూర్తిగా స్వేచ్ఛ ఉంటుందని వివరించారు. శాంతియుత వాతావరణంలో పారదర్శక ఎన్నికల కోసం తగిన పోలీసు బందోబస్తు చర్యలు చేపట్టాలని డీసీపీ వెల్లడించారు.పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ, భద్రత, సరైన బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. కేవలం ప్రజాస్వామ్యం ద్వారానే గ్రామాలు అభివృద్ధి అవుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి దండేపల్లి ఎస్ఐ తైహిసినోనుద్దీన్, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలి

**ఆదిలాబాద్ మహా :** గ్రామపంచాయతీ ఎన్నికలలో పోటీచేసే సర్పంచ్ అభ్యర్థులతో పాటు ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ ముఖ్య కార్యాలయంలో ఆయన మీడియా తో మాట్లాడారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా జిల్లా పోలీస్ శాఖ తరపున అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. 30 యాక్ట్ అమల్లో ఉందని అనుమతి లేకుండా అభ్యర్థులు ర్యాలీలు నిర్వహించవద్దన్నారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, సోషల్ మీడియా రెచ్చగొట్టేలా పోస్టులు చేసిన తగు చర్యలు తీసుకుంటామన్నారు. అక్రమంగా డబ్బు మద్యం రవాణాను కట్టడి చేసేందకు ఇప్పటికే చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేపడుతున్నామన్నారు.ప్రజల్లో పోలీసుల పట్ల నమ్మకం పెరిగేలా గ్రామాలలో ఫ్లాగ్ మార్చులు నిర్వహిస్తున్నామన్నారు. రూల్స్ కు విరుద్ధంగా నడుచుకుంటే కేసులు నమోదైతాయని ,ఎలక్షన్ కేసు నమోదైతే ప్రతీ ఎన్నికలకు బైండోవర్ చేయాల్సి ఉంటుందన్నారు. అందుకే అనవసరంగా కేసుల్లో ఇరుక్కుని కెరియర్ పాడు చేసుకోవద్దని సూచించారు.



# అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

**బెల్లంపల్లి రూరల్ సీఐ హనూక్**

**బెల్లంపల్లి, మహా:** స్థానిక సంస్థలఎన్నిక ల్లో భాగంగా బెల్లంపల్లి మండలంలో నిర్వహిస్తున్న ఎన్నికల్లో పాల్గొనే అభ్య లు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని నిబంధనలను అనుసరించి నడుచుకోవాలని బెల్లంల్లి రూరల్ సీఐ హనూక్ పేర్కొన్నారు. సోమవారంనాడు బెల్లంపల్లి మండలం పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులతో కూడిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు తప్ప నిసరిగా అనుసరించాలని ,ఎన్నికల విధులలో పాల్గొనే అధికారులకు మరియు పోలీసు సిబ్బందికి సహకరించాలని, నిబంధనల ప్రకారమే ప్రతి ఒక్కరు నడుచుకోవాలని దిశా నిర్దేశం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను పోలీసు శాఖ నిరోధిస్తుందని,నిబంధనలను అతిక్రమించినవారిపై చట్టరీత్యా చర్యలను తీసుకునేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఎన్నికల సంఘం రూపొందించిన నిబంధనలు తూచా తప్పకుండా అభ్యర్థులు తప్పనిసరిగా పాటించాలని ఎన్నికలలో పాల్గొనే అభ్యర్థులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఉద్రేకపూరితమైన ప్రసంగాలను కొనసాగించరాదని, సోషల్ మీడియాలో సైతం శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పోస్టులను పెట్టకూడదని పెట్టకూడదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రార్థనాలయాలు మసీదులు ఉండే చోట ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించకూడదని వెల్లడించారు. నిర్దేశిత అనుమతులు తీసుకున్న అనంతరం ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించేలా అభ్యర్థులునియమావళిని పాటించాలన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల పరిషత్ అధికారి మహేందర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# గుడుంబా స్థావరాలపై దేవాపూర్ పోలీసుల దాడులు

**బెల్లంపల్లి, మహా:** కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లోని లంబడితండా గ్రామంలో గుడుం బాను తయారు చేస్తున్న కేంద్రం పై దేవాపూర్ పోలీసులు ఎస్సై గంగారాం నేతృత్వం లో సోమవారం నాడు తని ఖీలు నిర్వహించి 1000 లీటర్ల బెల్లం పానకాన్ని గుర్తించి ధ్వంసం చేశారు. గుడుంబాను తయారుచేసినా విక్ర యించిన చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా గ్రామీణులను ఎస్సై హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే గుడుంబా, నాటు సారాయి విక్రయా లను నిరోధించేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకుంటామని, ఎవరిని ఉపేక్షించబోమని ఈ సందర్భంగా వెల్లడించారు.



# బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్ నిర్వహణ

**డిపార్ట్మెంట్ల వారీగా రికార్డులను పరిశీలించిన అడ్వైజర్లు డాక్టర్ ఎం.వి. పట్వర్ధన్, కిషోర్ కుమార్**

**వివరాలు వెల్లడించిన ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**

**బెల్లంపల్లి, మహా:** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ & పీజీ కళాశాలలో సోమవారం 202223 & 202324 విద్యా సం.కు సంబంధించిన అకాడమిక్ ఆడిట్ కార్యక్రమం సోమవారం నాడు నిర్వహించారు.అకాడమిక్ అడ్వైజర్లుగా చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. పట్వర్ధన్, అదే కళాశాలకు చెందిన సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్ కిషోర్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా డిపార్ట్మెంట్ల వారీగా రికార్డుల నిర్వహణతీరును పరిశీలించారు...రెండు విద్యా సంవత్సరాలకు సంబంధించి..బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలకు సంబంధించి 20 2223 విద్యా సంవత్సరంతో పాటు 202324 విద్యా సంవత్సరానికి సంబంధించిన అన్ని రకాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆయా డిపార్ట్మెంట్లఅకాడమిక్ ప్లానింగ్, విద్యార్థుల ఉత్తీర్ణత, మరియు వారిని కేంద్రీకృతంగా చేసుకొని నిర్వహించిన వివిధ కార్యక్రమాల రికార్డులు అన్నిటినీ ఒక్కొక్కటిగా చూశారు. కళాశాల మొత్తానికి సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించారు. సాయంత్రం ఎగ్జిట్ మీటింగ్లో అకాడమిక్ నిర్వహణకు సంబంధించి అవసరమైన పలు సలహాలు, సూచనలు కూడా చేశారు. ఈ అకాడమిక్ ఆడిట్లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# భైంసాలో దారుణ హత్య

**భైంసా మహా** : ప్రియురాలిపై అనుమానం హత్యకు దారితీసింది. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని సంతోషిమాత ఆలయ సమీపంలో మహిళ హత్యకు గురైన ఘటన ఓ టీ పాయింట్లో చోటుచేసుకుంది. భైంసా మండలం కుంసర గ్రామానికి చెందిన అశ్విని వేరే వ్యక్తితో సన్నిహితంగా ఉంటు చాట్ చేస్తుందన్న అనుమానంతో కత్తితో పొడిచి రాడ్ తో తలపై మోది దారుణంగా హత మార్చాడు ఆమె ప్రియుడు ఇప్పారె నాగెష్ ఈ విషయం తెలుసుకున్న భైంసా టౌన్ సీఐ గోపీనాథ్ ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానికుల వివరాల ప్రకారం కుంసర గ్రామానికి చెందిన మహిళకు ఇదివరకే వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా, భర్తతో పాటు కుటుంబానికి దూరంగా ఉంటోంది. ఈ క్రమంలో భైంసాలోని అంబేద్కర్ నగర్ కు చెందిన నగేష్ తో ఆమెకు పరిచయం ఏర్పడటంతో ఇద్దరూ సహజీవనం చేస్తున్నారు. ఉపాధి కోసం మృతురాలు టీ పాయింట్ నడుపుతూ ఉండేది. సోమవారం ఉదయం టీ పాయింట్ వద్ద కేకలు వినిపించడంతో స్థానికులు అక్కడికి వెళ్లి చూడగా అప్పటికే నగేశ్ చేతిలో అశ్విని హత్యకు గురైంది. రక్తపు మడుగులో విగతజీవిగా పడి ఉంది. నిందితుడు కూడా పక్కనే కూర్చొని ఉన్నాడు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నగేశ్ ను అదుపులోకి తీసుకున్నారు. క్లూస్ టీం ద్వారా వివరాలు సేకరించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు..



# అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**సర్పంచ్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్**

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం పెద్ద షాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ సోమవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఇండిపెండెంట్ అభ్యర్థి కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఐదు సంవత్సరాలుగా పెద్ద షాపూర్ గ్రామంలో అభివృద్ధి శూన్యం. ఒక అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామన్నారు. సమిష్టిగా పెద్ద షాపూర్ గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం.అన్నారు. ఈ కార్యక్రమంలో గాదె రాజశేఖర్ , రఘువీర్ పండిత్, గోపునామోని మల్లేష్ యాదవ్, రాఘవేందర్ యాదవ్, జిల్లా మల్లేష్ దేవులపల్లి నర్సింహా,శ్రీధర్ బాబు జిల్లా జగదీష్, కపిల్ దేవ్, రంజిత్ గౌడ్, మహిపాల్ జిల్లా విశాల్, గాదె రామ్మోహన్, కుక్కల నరసింహ,బొర్రా చంద్ర శేఖర్, ఉదయ్ గౌడ్, సయ్యద్ గౌస్ పాషా, ఢిల్లీ శివ, కుక్కల యాదయ్య,జిల్లా శ్రీనివాస్, నాగం లక్ష్మణ్, కిషోర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఈ.వి.ఎం. గోదాము వద్ద భారీ బందోబస్తు

**మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, మహా :** ఈ.వి.ఎం. గోదాము వద్ద భారీ బందోబస్తు నిర్వహించినట్లు మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ వెల్లడించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో ఈ.వి.ఎం. గోదాం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాము వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నార్సింగి లేబర్ అడ్డలో కార్మికులకు పలు సూచనలు అందించిన నార్సింగి పోలీస్‌లు సూచనలు

**గండిపేట,మహా:** గండిపేట మండలం నార్సింగి లేబర్ అడ్డలో సోమవారం నార్సింగి పోలీసులు,ఎఐటియుసి నాయకుల ఆధ్వర్యంలో కార్మికులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పనులు చేసే సమయంలో తగు జాగ్రత్తలు పాటిస్తూ మద్యం,గంజాయి వంటి మత్తు పదార్థాలకు బారిన పడకుండా ఉండాలన్నారు. ఒంటరి మహిళలు తోడు లేకుండా పనికి వెళ్లకూడదు అన్నారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, లేబర్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేష్ తో పాటు డిసి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.




## విమానాలకు బాంబు బెదిరింపుల మెయిల్..

**రాజేంద్రనగర్ మహా ;** విమానాశ్రయానికి బాంబు బెదిరింపుల కలకలం నిత్య కృత్యంగా మారింది. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి సోమవారం బాంబులు ఉన్నాయంటూ మెయిల్స్ పంపిచిన దుండగులు. కేరళ, కన్నూర్ హైదరాబాద్ ఇండిగో ఎయిర్ లైన్స్ విమానాల్లో, ఫ్రాంక్ ఫాంట్ హైదరాబాద్ లుఫ్తాన్సా ఎయిర్ లైన్స్ లో లండన్ హైదరాబాద్ బ్రిటిష్ ఎయిర్ లైన్స్‌కు బాంబు బెదిరింపు మెయిల్స్ పంపిన దుండగులు. ఎయిర్పోర్ట్ అధికారులు అప్రమత మై ప్రయాణికులను కిందికి దింపి ఐసోలేషన్‌కు తరలించారు. ఎయిర్పోర్ట్ అధికారులు మూడు విమానాలను బాంబు స్క్వాడ్ బృందాలతోతనిఖీలు నిర్వహించారు. బాంబు లేదని తెలడంతో ఏర్పోర్ట్ అధికారులు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.



## గ్రామ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా

**ఎంపీ అండతో నిధులు తీసుకువస్తా.**
**బిజెపి నాయకులు తోకల శ్రీనివాస్ రెడ్డి.**

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండల లోని పంచాయతీ ఎన్నికల్లో భాగంగా పిల్లోని గూడా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న పానుగంటి కల్పన రవీందర్ కి మద్దతుగా రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి సోమవారం పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పిల్లోని గూడా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా మీ అమూల్యమైన ఓటు వేసి ఆమెను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పిల్లోని గూడ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటు గ్రామ అభివృద్ధి తోడ్పడతానన్నారు. ఎంపీ కొండ విశ్వేశ్వ ర్ రెడ్డి చొరవతో మన గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. బిజెపి పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థికి ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి

**ఆమనగల్లు, మహా:** అమనగల్లు మండల పరిధిలోని ఆకుతోటపల్లి ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను తీర్చేందుకు తమను ఆశీర్వదించాలని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి న్యాలపట్ల నరేందర్ రెడ్డి సతీమణి న్యాలపట్ల సంపూర్ణ గ్రామ ప్రజలను కోరారు. సోమవారం ఆ గ్రామంలోని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు గ్రామంలోని ప్రజలందరూ తమ ను గెలిపించేందుకు ఉంగరం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజల్ని వేడుకున్నారు.




## వీధి కుక్కలు, కోతుల బెడద నివారించాలి

**ఆమనగల్లు, మహా:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో వీధి కుక్కలు, కోతుల బెడద తీవ్రంగా ఉందని, వీటిని నివారించాలని బీజేపీ నాయకులు సోమవారం కమిషనర్ శంకర్కు వినతిపత్రం సమర్పించారు. వీధి కుక్కలుచిన్నారులు,ప్రయాణికులపై దాడి చేస్తున్నాయని, కోతులు ఇళ్లలోకి చొరబడి తినుబండారాలు ఎత్తుకెళ్తున్నాయని వారు తెలిపారు. వెంటనే చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కండె హరిప్రసాద్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన వరంగల్ కలెక్టర్




**వరంగల్, మహా;** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల) ను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సోమవారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని జిల్లాకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపర్చినఈవీఎంలను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీలో తహసీల్దార్ శ్రీకాంత్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి బాకం హరిశంకర్, వైఎస్సార్ సిపి నుండి రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**ట్రాఫిక్ అదనపు డిసిపి రాయల ప్రభాకర్ రావు**

**వరంగల్ మహా;** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనం నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ అదనపు డిసిపి రాయల ప్రభాకర్ రావు తెలిపారు. గ్రేటర్ వరంగల్ ట్రై సిటీ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారులకు ట్రాఫిక్ శిక్షణ కేంద్రంలో అదనపు డిసిపి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు కౌన్సలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన దారులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మీ కుటుంబ యోగ క్షేమాలను దృష్టిలో పెట్టుకొని మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని ఇలా మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా మైనర్ల కు తల్లిదండ్రులు వాహనాలు అందజేయవద్దని, అలా చేస్తే వాహన యజమాని పై కేసు నమోదు చేయ బడుతుందని, వాహన దారులు తప్పక హెల్మెట్ ధరించడంతో పాటు లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ తోపాటు సంబంధిత పత్రాలు కలిగి వుండాలని, వాహనం పై ప్రయాణించే సమయంలో సెల్ ఫోన్ మాట్లాడ వద్దని అదనపు డిసిపి వాహనదారులకు సూచించారు. ఈ కార్యక్రమం లో ట్రాఫిక్ ఏసీపీ సత్యనారాయణ, ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బిజెపి సర్పంచ్ అభ్యర్థి చీరల పంపిణీ...

**సర్పంచ్ మరో వ్యక్తిపై కేసు నమోదు...**

**రాజేంద్రనగర్ మహా ;** ఓ సర్పంచ్ అభ్యర్థి చీరలు పంపిణీ చేస్తుండగా శంషాబాద్ రూరల్ పోలీసులు చీరలు స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసు నమోదు చేశారు. శంషాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం,,, శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో ఆదివారం చీరలు పంపిణీ చేస్తున్నారానే సమాచారం రావడంతో ఎస్ఐ రాఘవేంద్ర తన సిబ్బందితో వెంటనే అక్కడికి చేరుకున్నారు. ఇద్దరు వ్యక్తులు బహిరంగంగా చీరలు పంపిణీ చేస్తున్నట్లు గుర్తించారు. అందులో ఒకరు బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కత్తుల సుభాష్, మరొకరు హరీష్ గా గుర్తించారు. ఇరువురిపై ఎలక్షన్ నియమాల ప్రకారం కేసు నమోదు చేసి శంషాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల మధ్య పోటీ

**నేటితో ప్రచారం ముగియడంతో ఇద్దరు అభ్యర్థులు ఉధృతంగా ప్రచారం...**



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో ఇద్దరు అభ్యర్థి మధ్య సర్పంచ్ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎన్నికల పోరులో ఇద్దరు అభ్యర్థులు ఎల్గని ప్రభాకర్, యాటకారి వెంకటేష్ నువ్వా నేనా అన్నట్లుగా సోమవారం ప్రచారం కొనసాగించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన వ్యక్తులుగా ఇద్దరు సర్పంచ్ ఎన్నికల రేసులో ఉండడంతో ఇద్దరి మధ్య ప్రధాన పోటీ ఉంది. ఇద్దరు మాజీ సర్పంచులు తన అనుచరులను ఎన్నికల బరిలో దించారు. అభివృద్ధే ప్రధాన అజెండాగా రంగంలోకి దిగారు. బీసీల మధ్య ప్రధాన పోటీ నెలకొనడంతో సుల్తాన్ పల్లి గ్రామస్తులు ఎవరు గెలుస్తారు అనే ఉత్కంఠంతో ఎదురుచూస్తున్నారు. కార్యక్రమంలో ఇరుపాటి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..

**మొయినాబాద్ మహా:** మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామానికి చెందిన బోడ పెంటమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ రాంచెందర్ (రత్నం) మృతురాలి కుటుంబానికి పదివేల రూపాయల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. గ్రామంలోని పేద ప్రజలకు అండగా నిలుస్తున్న గ్రామ మాజీ సర్పంచ్ రాంచెందర్ (రత్నం) బోడ పెంటమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ.. గ్రామ మాజీ సర్పంచ్ రాంచెందర్ (రత్నం) మాట్లాడుతూ.. దేవుడు వారి కుటుంబానికి ధైర్యం ఇవ్వాలని భాగోద్వేగంతో పేర్కొన్నారు. పేద ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ముందుంటానని, మృతురాలి కుటుంబ సభ్యులకు ధైర్యం నింపారు. మాజీ సర్పంచ్ ఇచ్చిన చేయూతపై కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నరసింహ, అర్జునయ్య, ప్రహ్లాద్, శేఖర్, మోహన్, అంతయ్య, చంద్రమౌళి, రాజు, చంద్రయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## వ్యక్తిత్వ వికాసం పెంపొందించు కోవాలి

**సైకాలజిస్ట్ డాక్టర్ శివపురం రాధ**

**వరంగల్ మహా;** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సామాజిక సేవ ద్వారా ప్రతి ఒక్కరూ వ్యక్తిత్వ వికాసం పెంపొందించు కోవాలని సైకాలజిస్ట్ డాక్టర్ శివపురం రాధ లోకేష్ సూచించారు. ఏ ఎస్ఎం మహిళ డిగ్రీ, పీజి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సుకుమారి ఆధ్వర్యంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు వాణిశ్రీ, స్వాతి నేతృత్వంలో ఖిలా వరంగల్ మధ్య కోటలో నిర్వహిస్తున్న ఎన్.ఎస్.ఎస్ శిబిరం ఆదివారం రెండో రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి డాక్టర్ రాధ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం డాక్టర్ రాధా మాట్లాడుతూ వ్యక్తిత్వ వికాసం పెంపొందించు కోవడానికి కావలసిన పలు సూచనలు సలహాలు అందించారు. అలాగే విద్యార్థులు చదువు తోపాటు సేవాభావం కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వాణిశ్రీ, స్వాతి, అధ్యాపకులు సుమలత, శ్రీ వేణి, సరిత, హారిక పాల్గొన్నారు.




## అవినీతి రహిత సమాజమే మనందరి లక్ష్యం

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**హన్మకొండ మహా;** అవినీతి రహిత సమాజం ఏర్పాటు చేయడమే మన అందరి లక్ష్యమని వరంగల్ సీపీ తెలిపారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అవగాహన ర్యాలీని వరంగల్ పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. హనుమకొండ జూనియర్ కళాశాల నుండి అశోక సెంటర్ వరకు నిర్వహించిన ఈ అవగాహన ర్యాలీలో విద్యార్థులతో పాటు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఏసీబీ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ అవినీతిని నిర్మూలించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని తద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అలాగే భవిష్యత్తులో అవినీతి నిర్మూలనలో విద్యార్థి, యువత పాత్ర చాలా కీలకమని ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే 1064 టోల్ ఫ్రీ నంబర్ కు సమాచారం అందించాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏసీబీ డి ఎస్పీ సాంబయ్య, ఇన్స్ స్పెక్టర్ సట్ల రాజు తో పాటు ఇతర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎలక్షన్లకు సెలవులు ప్రకటించిన జిల్లా కలెక్టర్

**ఓటర్లు తమ ఓటు హక్కును తప్పక వినియోగించుకోవాలి**



**వరంగల్ మహా;** వరంగల్ జిల్లాలో డిసెంబర్ 11, 14, 17 వ తేదీలలో మూడు దశలలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల ఎన్నికలలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుట కు గాను ఆయా తేదీలలో స్థానిక సెలవు గా ప్రకటిస్తూ వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు , కలెక్టర్ కు దత్తత చేయబడిన అధికారాల మేరకు జిల్లాలో సర్పంచ్ లు, వార్డ్ సభ్యుల స్థానాలకు పోలింగ్ జరుగు ఆయా ప్రదేశాలలో వివిధ ప్రభుత్వ, ఉద్యోగులకు సాధారణ సెలవు, ప్రైవేట్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులకు వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించినట్లు తెలిపారు. అందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు ఓటర్లు తప్పకుండా తమ విలువైన ఓటును పోలింగ్ రోజున వినియెగించుకోవాలని కలెక్టర్ కోరారు. అదేవిధంగా ఎన్నికలకు నోటి ఫై చేయబడిన ప్రాంతాలలో ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాల కోసం ఉపయోగించే ప్రభుత్వ భవనాలు, విద్యా సంస్థ భవనాలు, ఇతర భవనాలు మొదలైన వాటికి పోలింగ్ రోజు, ముందు రోజు, అంటే మొదటి విడతలో ఈ నెల 10, 11 వ తేదీల్లో, రెండో విడతలో ఈ నెల 13, 14 తేదీల్లో, మూడవ విడతలో భాగంగా ఈ నెల 16, 17 తేదీల్లో కూడా స్థానిక సెలవులు ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు.

## ఈనెల 9న రెండో విడత ఎన్నికల అధికారులకు శిక్షణ

**జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్..**
**ఇప్పటికే మొదటి విడత శిక్షణ పూర్తయింది**
**ఎన్నికల విధులకు గైర్హాజరు కావద్దు**
**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం పోలింగ్ సిబ్బందిని నియమించుట కొరకై మూడవ విడతలో రెండవ ర్యాండమైజెషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి చేశారు. సోమవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ మూడవ విడతలో రెండవ ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు. జిల్లాలో నిర్వహించే గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే 4458 ప్రిసైడింగ్, అధికారులను, ఇతర అధికారులతో కూడిన బృందాలను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. వీరికి ఇప్పటికే మొదటి విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు. రెండవ విడత మండలాలలో పోలింగ్ సిబ్బందికి ఈనెల 9న వారికి కేటాయించిన మండల కేంద్రాలలో రెండవ విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠిన చర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు. ఈ ర్యాండమైజెషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్,(లోకల్ బాడీస్) డీపిఓ సురేష్ మోహన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వేళ ప్రచారంలో నర్కుడా సరళే సపరేటు

**హైటెక్ అంగులతో ప్రచారం...**
**ఎన్నికల ఖర్చు జాంతానై...**
**ఇంత జరుగుతున్న ఎన్నికల అధికారి పతానై..**

**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ మండలంలోనే నర్కుడా గ్రామ పంచాయతీ ఎన్నికలు అంటే ఆ ప్రచార సరళే సపరేటు. ఎన్నికల నియమాలు జాంతాన్తై భారీ ఎల్ఈడి స్క్రీన్ లతో గ్రామాల్లో ప్రచార పోరు. త్రిముఖ పోటీలో తగ్గేదే లే ఎంత డబ్బున్నా ఖర్చు కానీ సర్పంచ్ వదిలేదిలే అన్నట్టుగా అభ్యర్థులు ఓరాహోరీగా వినూత రీతిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. భారీ ప్రచార రథాలతో గ్రామాల్లో ఎల్ఈడి స్క్రీన్ లతో ప్రచారాలు, అభ్యర్థి పార్టీ ఆఫీసు ముందు మరో ఎల్ఈడి తో ప్రచారం. కోట్లల్లో ఖర్చు చికెన్ మటన్ తో రోజు గుడారాలలో భోజనాలు రాత్రి అయితే చాలు ఫుల్లుగా మద్యం ఏర్పాట్లు. ఒక్కో అభ్యర్థి రోజు లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. ఎన్నికల రిటరింగ్ అధికారి, ఫ్లయింగ్ స్క్వాడ్ ఇవన్నీ గమనిస్తున్నారా. ఎన్నికల అధికారుల అలసత్వం వల్లే నర్కుడా గ్రామంలో ప్రతిరోజు లక్షలో ఖర్చు పెడుతున్నారు. ఎన్నికల నియమాల ప్రకారం ఒక్కో సర్పంచ్ అభ్యర్థి సపరేటు బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి 1,50,000 ఖర్చు చూపించాలి. కానీ ఇక్కడ ఒక అభ్యర్థి ఒకే రోజు రెండు లక్షల వరకు ఖర్చు జరుగుతుంది. ఇంత జరుగుతున్న ఎన్నికల అధికారులు ఇటుపక్క రావట్లేదు అంటే అర్థం చేసుకోవాలి. నర్కుడా సర్పంచ్ అభ్యర్థులు అంటే మజాకా అన్న ట్లుగా తయారైంది. మంగళవారం చివరి రోజు కావడంతో ప్రచారం మరి ముదురుతుంది అన్న భయంతో గ్రామస్తులు బిక్కుబిక్కుమంటూన్నారు. ఓరెత్తుతున్న హైటెక్ ఎన్నికల ప్రచారాన్ని అధికారులు నియంత్రించగలరా.

## నగరంలో విస్తృత స్థాయిలో పోలీసుల తనిఖీలు

**తనిఖీల్లో స్వయంగా పాల్గొన్న వరంగల్ సీపి**




**వరంగల్ హన్మకొండ మహా;** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ కమిషనరేట్ పరిధిలో సోమవారం ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలోని ప్రాంతాల తో పాటు ప్రధాన రహదారుల్లో పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో స్వయంగా వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ పాల్గొన్నారు. వరంగల్ సీపీ ఆదేశాల మేరకు ట్రైసిటీ పరిధిలో పోలీసు సిబ్బంది సోమవారం సాయంత్రం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని కాలనీలను దిగ్బంధం చేసి ముమ్మరంగా సోదాలు చేశారు. అనుమానిత వ్యక్తుల వాహనాలు, ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. ఎవరైనా అనుమానితులు కనిపిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ నేపథ్యంలో సీపి ఆదేశాల మేరకు, వరంగల్ సబ్ డివిజన్ ఏఎస్పి శుభం ప్రకాష్ నేతృత్వంలో మట్టేవాడ పోలీసులు 7 మోరీ ల వద్ద, ఇంతే జార్గంజ్ పోలీసులు కాశిబుగ్గ, వరంగల్ చౌరస్తా వద్ద, వీరితోపాటు మిల్స్ కాలనీ పోలీసులు లేబర్ కాలనీ, ఖమ్మం రోడ్డు లో ముమ్మర తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఇన్స్పెక్టర్లు ఎంఏ షుకూర్, ఎన్ కరుణాకర్ రావు, బొల్లం రమేష్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పిఎంఎవై పోర్టల్‌లో లబ్ధిదారుల వివరాలు నమోదు చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**
**పైడిపల్లి , దేశాయిపేట, తిమ్మాపూర్,దూపకుంట ప్రాంతాల్లోని రెండు పడక గదుల ఇళ్ల పరిశీలన**



**వరంగల్ మహా ;** పిఎంఎవై పోర్టల్ లో లబ్ధిదారుల వివరాలు నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం వరంగల్ లోని పైడిపల్లి, దేశాయిపేట, తిమ్మాపూర్, దూపకుంట ప్రాంతాల్లో రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణాలను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సంబంధిత విభాగాల అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ పి ఎం ఆవాస్ యోజన (పి ఎం ఏ వై ) పథకం లో భాగం గా ఆన్ లైన్ పోర్టల్ లో ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను నిర్దేశిత గడువులోగా నమోదు చేయాలని సూచించారు. ఇందుకోసం సంబంధిత విభాగాల అధికారులు సూచించిన పారామీటర్ ల ప్రకారం పూర్తి చేయాలని రెండు పడక గదుల ఇళ్ల లో శుభ్రత తో పాటు నీటి సరఫరా, ఎలక్ట్రిసిటీ, వంటి మౌలిక ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో బల్దియా సి ఎం.హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఆర్& బి ఈఈ రాజేందర్, ఎన్ పి డి సి ఎల్ ఎస్ ఈ మధుసూదన్, ఆర్ డి ఓ సుమా, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఈ ఈ లు సంతోష్ బాబు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రూ 7లక్షల కోట్ల సంపద ఆవిరి

దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోయాయి. మదుపరులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతోపాటు ఈవారంలో అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా తమ పెట్టుబడులను వెనక్కితీసుకోవడం మార్కెట్లో సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఒక దశలో 800 పాయింట్ల పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ 85 వేల కీలక మైలురాయిని కోల్పోయింది. చివరకు 609.68 పాయింట్లు కోల్పోయి 85,102.69 వద్ద ముగిసింది. వరుసగా రెండు రోజులుగా పెరుగుతూ వచ్చిన నిఫ్టీ 26 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది.

చివరకు 225.09 పాయింట్లు పతనం చెంది 25,960.55 వద్ద స్థిరపడింది. ఫెడ్ నిర్ణయానికి ముందే మదుపరులు అప్రమత్తతకు మొగ్గుచూపడంతో సూచీలు నష్టపోయాయని జియోజిట్ ఇన్వెస్ట్‌మెంట్ రీసర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. రెండో త్రైమాసికంలో భారత వృద్ధిరేటు రికార్డు స్థాయిలో నమోదవడం, రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను పావు శాతం తగ్గించినప్పటికీ మదుపరులలో సెంటిమెంట్‌ను మెరుగుపరుచలేకపోయిందన్నారు. మదుపరులు రూ. 7.12 లక్షల కోట్ల సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిస్టైన సంస్థల మార్కెట్ విలువ రూ.464.19 లక్షల కోట్లకు తగ్గింది.

### ఇండిగో షేరు ధమాల్

ఇండిగో పేరుతో విమాన సేవలు అందిస్తున్న ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్ షేరు కుప్పకూలింది. పైలెట్ల కొరతతో విమాన సర్వీసులను రద్దు ఏడో రోజుకు చేరడంతో కంపెనీ షేరు కకావికలమైంది. సోమవారం కూడా సంస్థ షేరు 8.62 శాతం తగ్గి రూ.4,926.55 వద్ద ముగిసింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.17,884.76 కోట్లు కరిగిపోవడంతో రూ.2 లక్షల కోట్ల దిగువకు రూ.1,89,719. 34 కోట్లకు పడిపోయింది. నవంబర్ 28న రూ.5,901గా ఉన్న కంపెనీ షేరు ఇప్పటి వరకు 17 శాతం పతనం చెందింది

## రూపాయి 10 పైసలు డౌన్

**రూపాయి విలువ మరింత పడిపోయింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 90.05 వద్ద ముగిసింది. క్రూడాయిల్ ధరలు భారీగా పుంజుకోవడం, విదేశీ నిధులు తరలిపోవడంతో కరెన్సీ విలువకు మరిన్ని చిల్లులు పడ్డాయని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. అమెరికా-భారత్ మధ్య జరుగుతున్న వాణిజ్యంపై అనిశ్చిత స్థితి నెలకొనడంతో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొన్నదన్నారు. 90.07 వద్ద ప్రారంభమైన డాలర్-రుపీ ఎక్సేంజ్ రేటు ఇంట్రాడేలో 90.26 కనిష్ఠ స్థాయికి జారుకున్నది. చివరికి 10 పైసలు నష్టపోయి 90.05 వద్ద ముగిసింది.**

# రూపాయి పతననికి కారణాలు ఇవే !



''రూపాయి విలువ పడిపోతోంది'' ఈ మాటను మనం తరచుగా వింటుంటాం. అమెరికన్ డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ పడిపోయినప్పుడల్లా దేశ ప్రజలపై ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్రంగా ప్రభావం పడుతుంది. ప్రస్తుతం అంతర్జాతీయంగా నెలకొన్న సమస్యలు, ఇతర కారణాల వల్ల మన రూపాయి విలువ రోజురోజుకు పడిపోతుంది. బుధవారం ఏకంగా డాలర్‌తో పోలిస్తే రూ.90 మార్క్ దాటింది. దేశ చరిత్రలో ఇంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఇదే మొదటిసారి. శుక్రవారం నాటికి రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే.. రూ.89.95గా ఉంది. అసలు రూపాయి విలువ ఎందుకు పడిపోతోంది ?. ఇలా జరిగినప్పుడు దాని పర్యావసనాలు ఎలా ఉంటాయి ? అనేదాని గురించి ఇప్పుడు పూర్తిగా తెలుసుకుందాం.

### విదేశీ పెట్టుబడుల తరలింపు

అమెరికాలో కూడా ప్రస్తుతం ద్రవ్యోల్బణం కొనసాగుతోంది. దీన్ని నియంత్రించేందుకు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ అనూహ్యంగా వడ్డీ రేట్లను పెంచింది. దీంతో అమెరికాలో పెట్టుబడులు పెట్టేందుకు లాభదాయకంగా, సురక్షితంగా మారింది. ఈ క్రమంలోనే విదేశీ పెట్టుబడిదారులు భారత స్టాక్ మార్కెట్ల నుంచి తమ పెట్టుబడులను భారీ మొత్తంలో వెనక్కి తీసుకున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి డిసెంబర్ 2వ తేదీ నాటికి 17 బిలియన్ డాలర్లు (రూ.1.5 లక్షల కోట్లు) విలువ చేసే షేర్లు అమ్మేసి వాటిని డాలర్లోకి మార్చుకున్నారు. ఈ సంపదను అంతా తమ దేశాలకు తరలించేశారు. ఇది రూపాయిపై ఒత్తిడిని తీవ్రంగా పెంచింది.

### టారిఫ్ ఎఫెక్ట్

ఇటీవల ట్రంప్ భారత్‌పై సుంకాలు 50 శాతానికి పెంచిన సంగతి తెలిసిందే. దీనివల్ల అమెరికాకు ఎగుమతి అయ్యే దేశీయ వస్తువులు అక్కడ ఖరీదుగా మారడంతో వాటికి డిమాండ్ తగ్గుతోంది. ఫలితంగా అమెరికాకు మన ఎగుమతులు తగ్గడంతో భారత్‌కు వచ్చే డాలర్ల ప్రవాహం తగ్గిపోయింది. దీని ప్రభావంతో విదేశీ మారక నిల్వలు తగ్గి డాలర్ల కొరత ఏర్పడింది. క్రమంగా రూపాయి బలహీనపడుతూ వస్తోంది.

### పెరిగిన చమురు ధరలు

భారత్ ఇంధన అవసరాల కోసం దిగుమతులపై ఎక్కువగా ఆధారపడుతోంది. ప్రస్తుతం ముడి చమురు ధరలు కూడా అంతర్జాతీయ మార్కెట్‌లో పెరిగిపోయాయి. దీనివల్ల భారత్.. గతంలో కంటే ఎక్కువ డాలర్లు పెట్టి ముడి చమురును దిగుమతి చేసుకునేందుకు ఎక్కువ డాలర్లు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. మన దేశానికి 85 శాతం చమురు విదేశాల నుంచే వస్తోంది. ప్రతీ సంవత్సరం 170 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు విదేశాల నుంచి దిగుమతి అవుతోంది. 202223లో అప్పటి రూపాయి విలువ రూ.82.60 ప్రకారం ముడి చమురు కోసం రూ.12 లక్షల కోట్లు ఖర్చు చేశాం. ఇప్పుడు అదే స్థాయిలో దిగుమతి చేసుకోవాలంటే అదనంగా మరో 2 లక్షల కోట్లు ఖర్చు చేయాల్సిన పరిస్థితి వస్తోంది. చమురుతో పాటు ఎలక్ట్రానిక్స్, ఎరువులు, వంట నూనెల కోసం కూడా మనం విదేశీ సరఫరాదారులపైనే ఆధారపడున్నాం. మొత్తంగా చూసుకుంటే మన ఎగుమతులు తక్కువగా ఉంటే.. దిగుమతి చేసుకునేవి ఎక్కువగా ఉన్నాయి. దీనివల్ల భారత్ నుంచి అధిక మొత్తంలో డాలర్లు బయటికి వెళ్లిపోవడంతో రూపాయి బలహీనపడుతూ వస్తోంది.

### క్షీణిస్తున్న రూపాయి విలువ

1947లో భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినప్పుడు రూపాయి మారకం విలువ డాలర్‌తో పోలిస్తే రూ.3.30గా ఉండేది. 1991లో రూ.22.74, 2000లో రూ.44.94, 2018లో రూ.70.09, 2022లో రూ.81.35గా ఉంది. 2025 చివరినాటికి దాదాపు రూ.90కి చేరింది. రూపాయి విలువ ఇలా క్రమంగా క్షీణిస్తుండటంతో ఆర్థిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్బీఐ ఎలాంటి చర్యలు తీసుకుంటుంది అనేదానిపై ఆసక్తి నెలకొంది.

### రూపాయి విలువ తగ్గితే ప్రభావం

రూపాయి విలువ తగ్గిపోయినప్పుడు విదేశాల నుంచి దిగుమతి అయ్యే చమురు, ఎలక్ట్రానిక్స్, బంగారం, మెడికల్ పరికరాలు, ఇతర వస్తువుల ధరలు పెరిగిపోతాయి. వీటి ప్రభావంతో పెట్రోల్, డిజిల్, వంటగ్యాస్ ధరలు పెరుగుతున్నాయి. ఇతర ఉత్పత్తుల రవాణా ఖర్చులు పెరుగుతాయి. దేశంలోకి వచ్చే దిగుమతులు పెరగడంతో సాధారణ ప్రజలు కొనే అన్ని రకాల వస్తువులు పెరిగిపోతాయి. అంతేకాదు విదేశాలకు వెళ్లేవారి ఖర్చులు అధికమవుతాయి. విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు, వారి కుటుంబాలకు ఇది భారంగా మారుతుంది. రూపాయి పడిపోయినప్పుడు దేశీయ సంస్థలు లేదా ప్రభుత్వం విదేశాల్లో తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లింపులు పెరిగి ఆర్థిక భారంగా మారుతుంది.

### రూపాయి బలపడాలంటే


**రూపాయి బలపడాలంటే దేశాభివృద్ధికి దోహదపడే వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వాలి. విదేశీ కంపెనీలు దేశంలో నేరుగా తమ వ్యాపారాలు, సంస్థలు స్థాపించుకునేందుకు విధానాలను మరింత సులభతరం చేయాల్సిన అవసరం ఉంది. దీనివల్ల విదేశీ పెట్టుబడులు పెరిగి దేశానికి డాలర్లను తీసుకొస్తాయి. అలాగే విదేశాల నుంచి దిగుమతులపై ఎక్కువగా ఆధారపడటాన్ని తగ్గించుకోవాలి. దీనివల్లే ప్రధానంగా రూపాయి విలువ పడిపోతోంది. ఇందుకోసం చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు అనేక రాయితీలు ఇచ్చి ఉత్పత్తులను పెంచాలి. దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. అలాగే విద్య, వైద్యంతో పాటు అనేక సేవా రంగాలను ప్రభుత్వమే మెరుగ్గా నిర్వహించాలి. మన దేశం నుంచి ఎగుమతులు పెంచగలిగితే విదేశీ మారక నిల్వలు పెరుగుతాయి. దీనివల్ల దేశ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ఉండి రూపాయి బలపడుతుంది.**



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL




# కాంగ్రెస్ ఎప్పుడూ మహిళా వ్యతిరేకి



స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించిన వందేమాతరం గేయానికి ఎట్టకేలకు గుర్తింపు వచ్చిందని, ఆ గేయం జాతి గర్వకారణం అని, కానీ ఆ గేయంలో ఉన్న దుర్గామాత చరణాలను కాంగ్రెస్ పార్టీ తొలగించిందని బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ అన్నారు. ఇవాళ లోక్‌సభలో వందేమాతరం గేయం గురించి చర్చ జరిగింది. ఆ చర్చలో ప్రధాని మోదీ మాట్లాడుతూ వందేమాతరం గీతాన్ని కాంగ్రెస్ ముక్కలు చేసినట్లు ఆరోపించారు. ఆ అంశం గురించి ఎంపీ కంగనా రనౌత్ స్పందించారు. పార్లమెంట్ ఆవరణలో రిపోర్టర్లతో ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సంగ్రామాన్ని నడిపించిన గీతానికి ఇప్పుడు క్రెడిట్ దక్కడం గర్వకారణం అన్నారు. ఆ గేయంలోని దుర్గామాత చరణాలను తొలగించారని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళా వ్యతిరేకి అని ఆమె ఆరోపించారు. వందేమాతం గీతంలో ఉన్న దుర్గాదేవి చరణాలను 1937లో తొలగించినట్లు ఇటీవల బీజేపీ నేత సీఆర్ కేశవన్ పేర్కొన్నారు. కొన్ని వర్గాల ప్రజలను సంతోషపెట్టేందుకు నెహ్రూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఆ గేయంలో ఉన్న తొలి రెండు చరణాలను మాత్రమే కాంగ్రెస్ పార్టీ ఆమోదించిందన్నారు. దీంతో ఆ సాంగ్‌పై ఇప్పుడు కొత్తగా చర్చ మొదలైంది. వందేమాతం గీతం గురించి ఎన్నో ఏళ్లుగా చర్చ సాగుతోందని, ఆ పాట గురించి అందరికీ తెలియాలని, మన సంస్కృతి, సంప్రదాయం, చరిత్ర గురించి తెలుసుకోవాలని బీజేపీ ఎంపీ అరుణ్ గోవిల్ అన్నారు.

# వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది..!



భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా వందే భారత్ రైళ్లను తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు దూసుకెళ్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను సైతం పట్టాలెక్కించబోతున్నది. ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీపాట్నా మార్గంలో నడువనున్నది. డిసెంబర్ చివరి నాటికి ఈ రైలు రాకపోకలు సాగించే అవకాశాలున్నాయి. ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి. ఈ రైలును ప్రారంభోత్సవం కోసం ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నివేదిక ప్రకారం.. బెంగళూరులోని బీఈఎంఎల్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో తయారవుతున్న ఈ వందే భారత్ స్లీపర్ రెండు రేక్‌లలో ఒకటి ఇప్పటికే పూర్తయ్యింది. తొలి రేక్ డిసెంబర్ 12న ఉత్తర రైల్వేకు బయలుదేరుతుంది. ఆ తర్వాత ఢిల్లీపాట్నా మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలులో 16 కోచ్‌లు 827 బెర్త్‌లో ఉంటాయి. ఇందులో 611 థర్డ్ ఏసీ, 188 సెకండ్ ఏసీ, 24 ఫస్ట్ ఏసీ బెర్తులు ఉంటాయి. ఈ రైలును అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు. రైలులో ఆటోమేటిక్ డోర్లు, బయో టాయిలెట్స్, సీసీటీవీ కెమెరాలు, వ్యక్తిగత రీడింగ్ లైట్లు, ప్రీమియం క్వాలిటీతో సౌకర్యవంతమైన ఇంటీరియర్ ఉంటుంది. ఈ రైలు గంటకు గరిష్ఠంగా 160 కిలోమీటర్ల వేగంతో నడిచేలా రూపొందించారు. ఇందులో కవచ్ సిస్టమ్, క్రాష్ రెసిస్టెంట్ స్ట్రక్చర్ వంటి అధునాతన భద్రత టెక్నాలజీ అమర్చారు. అవసరమైతే కోచ్ సంఖ్యను 24కు పెంచనున్నారు. ఢిల్లీరాజేంద్రనగర్ మార్గంలో తేజస్ మార్గంలో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వారంలో ఆరు రోజులు రాకపోకలు సాగిస్తుంది. రైలు సాయంత్రం పట్నా రాజేంద్రనగర్ టెర్మినల్ నుంచి సాయంత్రం బయలుదేరి ఉదయం ఢిల్లీకి చేరుకుంటుంది. తిరిగి తేజస్ రైలు తరహాలోనే నడుస్తుంది. నెలాఖరు నాటికి వందే భారత్ స్లీపర్ రైలును రెగ్యులర్‌గా నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా దానాపూర్ డివిజన్ ధ్రువీకరించింది.



# ఇప్పుడు వందేమాతరంపై చర్చ దేనికి..?

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు అవుతున్నదని, ఇప్పుడు వందేమాతరం పై చర్చ దేనికని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వాయనాడ్ ఎంపీ ప్రియాంకాగాంధీ ప్రశ్నించారు. వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం ఇవాళ లోక్‌సభ లో ఈ గేయంపై చర్చ చేపట్టింది. ఈ చర్చలో పాల్గొన్న ప్రియాంకాగాంధీ ప్రభుత్వాన్ని పైవిధంగా ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వందేమాతరంపై చర్చ చేపట్టడానికి రెండే రెండు కారణాలు ఉన్నాయని ప్రియాంకాగాంధీ చెప్పారు. అందులో మొదటిది వచ్చే ఏడాది జరగనున్న బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు కాగా, రెండోది దేశ ప్రజల దృష్టిని భవిష్యత్తు వైపు మళ్లకుండా గతంపైనే నిలిపి ఉంచడం కోసమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ మంచి ప్రసంగం చేశారు కానీ, నిజాలు చెప్పడంలో ఆయన బలహీనంగా కనిపించారని అన్నారు. అంతేగాక 'మీరు ఎన్నికల కోసం పనిచేస్తుంటే మేం దేశ ప్రజల కోసం పనిచేస్తున్నాం' అని బీజేపీని ఉద్దేశించి ప్రియాంకాగాంధీ అన్నారు. మేం ఎన్ని ఎన్నికలు ఓడిపోయామనేది విషయం కాదని, మేం ప్రజల కోసం మీతో, మీ సిద్ధాంతాలతో పోరాడుతూనే ఉంటామని చెప్పారు. దేశం కోసం మా పోరాటం కొనసాగుతుందని, మా పోరాటాన్ని మీరు అడ్డుకోలేరని వ్యాఖ్యానించారు.



# జపాన్‌ను వణించిన భారీ భూకంపం..

ఉత్తర జపాన్ తీరంలో సోమవారం శక్తివంతమైన భూకంపం సంభవించింది. దాంతో సునామీ హెచ్చరికలు జారీ చేసినట్లు జపాన్ వాతావరణ సంస్థ పేర్కొంది. తీర ప్రాంతనగరమైన అమోరికి సమీపంలోని హక్కైడో తీరంలో రిక్టర్ స్కేల్‌పై 7.6 తీవ్రతతో భూకంపం సంభవించినట్లు తెలిపింది. సముద్ర ఉపరితలం నుంచి 50 కిలోమీటర్ల దిగువన భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. దాంతో జపాన్ పసిఫిక్ తీర ప్రాంతంలో సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈశాన్య తీరాన్ని 10 అడుగుల ఎత్తు వరకు అలలు ఎగిసిపడే అవకాశం ఉందని పేర్కొంది. ఉత్తర జపాన్ అంతటా హక్కైడో, అమోరి, ఇవాటేతో సహా అనేక ప్రాంతాలు సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ ప్రాంతంలో అణువిద్యుత్ కేంద్రాలు ఉండడంతో హెచ్చరికలు జారీ అయ్యాయి. ఈ ప్రాంతంలో అణు విద్యుత్ ప్లాంట్ల భద్రతా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పబ్లిక్ బ్రాడ్‌కాస్టర్ ఎన్‌హెచ్‌కే పేర్కొంది. భూకంపం కారణంగా ఇప్పటి వరకు ఏమైనా నష్టం జరిగిందా? అన్న వివరాలు మాత్రం తెలియరాలేదు.



# యువతి వల్లే ఉగ్ర కుట్ర బయటపడింది..

ఇటీవల దేశరాజధాని ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన బాంబు పేలుడు ఘటన సంచలనం రేపిన సంగతి తెలిసిందే. ఈ ప్రమాదంలో 15 మంది ప్రాణాలు కోల్పోయారు. అయితే తాజాగా దీనికి సంబంధించి జమ్మూకశ్మీర్ సీఎం ఒమార్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రేమ విఫలమైన ఓ యువతి తన మాజీ ప్రియుడి గురించి పోలీసులకు ఫిర్యాదు చేయడం వల్లే ఢిల్లీ ఉగ్రవాద కుట్ర బయటపడిందని పేర్కొన్నారు. 23వ హిందుస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్ లో ఆయన వ్యాఖ్యలు చేశారు. ఈ పరిస్థితి లోతైన భద్రత లోపాలను ప్రతిబింబిస్తుందని అన్నారు. అనుమానితుల గురించి తనకు ఎలాంటి ముందస్తు సమాచారం రాలేదని తెలిపారు. జమ్మూకశ్మీర్‌లో ఓ యువతిని తన ప్రియుడు వదిలేడంతో ఆమె బాధపడిందని అన్నారు. అక్కడ వేర్పాటువాదులకు సంబంధించిన పోస్టర్లు తన మాజీ ప్రియుడు అతికించాడని ఆమె పోలీసులకు చెప్పినట్లు తెలిపారు. అతడిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో ఆ నిందితుడి వెనుక మరికొందరు ఉన్నట్లు విచారణలో తేలిందని చెప్పారు. అందులో ఒక డాక్టర్‌కు కూడా వీళ్లతో సంబంధం ఉందన్నారు. ఈ ఉగ్రకుట్రలో భాగమైన ఆ డాక్టర్‌ను, ఈ నెట్‌వర్క్‌లో ఉన్న వాళ్లను పట్టుకునేలా ఈ దర్యాప్తు దారితీసిందని తెలిపారు.




# అద్దం ముందు నిలబడి అబద్ధం చెప్పలేనే..

అగ్ర హీరో రవితేజ ప్రధాన పాత్ర పోషిస్తున్న ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్తమహాశయులకు విజ్ఞప్తి'. అషికా రంగనాథ్, డింపుల్ హయతి కథానాయికలు. కిశోర్ తిరుమల దర్శకుడు. సుధాకర్ చెరుకూరి నిర్మాత. సంక్రాంతి కానుకగా సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రమోషన్స్‌లో వేగం పెంచారు. ఇప్పటికే తొలి పాట 'బెల్లా బెల్లా..' ఆడియన్స్‌ని ఆకట్టుకున్నదని ఆనందం వ్యక్తం చేస్తున్న మేకర్స్.. ఈ నెల 10న రెండోపాటను విడుదల చేయనున్నారు.ఈ సందర్భంగా ఈ పాట ప్రోమోను సోమవారం విడుదల చేశారు. 'అద్దం ముందు నిలబడి.. అబద్ధం చెప్పలేనే.. నా అద్దం అంటే నువ్వేమరీ.. ఆ నిజం దాచలేనే..' అంటూ చంద్రబోస్ రాసిన ఈ పాటను భీమ్స్ సిసిరోలియో స్వరపరచగా, శ్రేయా ఘోషల్, కపిల్ కపిలన్ కలిసి ఆలపించారు. చక్కటి మెలోడీతో, ఆహ్లాదకరమైన పిక్చరైజేషన్‌తో ఈ పాట పల్లవి సాగింది. పూర్తి పాటను ఈ నెల 10న విడుదల చేస్తారు.

# మరో లేడీ ఓరియెంటెడ్ చిత్రంలో?

'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా నటిగా రష్మికలోని మరో కోణాన్ని ఆవిష్కరించింది. ఆమెను ప్రధానంగా చేసుకొని బలమైన కథలతో సినిమాలు చేయొచ్చనే నమ్మకాన్ని మేకర్స్‌కి కలిగించిన సినిమా 'ది గర్ల్‌ఫ్రెండ్'. అందుకే ఇప్పుడు పలువురు దర్శకులు రష్మిక కోసం కథలు అల్లే పనిలో పడ్డారు. వారిలో ముందువరుసలో ఉన్నారు 'జాతిరత్నాలు'ఫేం కె.వి.అనుదీప్. ఇప్పటికే రష్మిక కోసం ఆయన ఓ కథను సిద్ధం చేశారట. అయితే.. ఈ కథ అనుదీప్ గత చిత్రాల తరహాలో కామెడీ కాన్సెప్ట్ కాదట. ఈసారి తన ధోరణికి పూర్తి భిన్నంగా భావోద్వేగాలతో కూడిన సీరియస్ కథనే అనుదీప్ సిద్ధం చేశారట. ఇక ఆ కథను నేషనల్ క్రష్‌కి వినిపించడమే తరువాయి. ఈ సినిమా తీసేందుకు స్వప్న సినిమా సంస్థ కూడా సిద్ధంగా ఉన్నదని తెలిసింది. మరి ఈ వార్తలో నిజం ఎంతుందో తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.





టాలీవుడ్, కోలీవుడ్ సినిమాల ద్వారా పాపులారిటీ దక్కించుకున్న హీరోయిన్ సునయన ప్రేమలో పడినట్లు ప్రకటించింది. అది కూడా ఇండియన్‌తో కాదు యూఏఈకి చెందిన యూట్యూబర్‌తో లవ్‌లో మునిగి తేలుతుంది. యూఏఈ ఇన్‌ఫ్లుయెన్సర్ ఖాలిద్ అల్ అమేరీ తన బర్త్ డే సందర్భంగా పెట్టిన పోస్ట్‌తోఈ విషయంపై క్లారిటీ వచ్చింది. ఖాలిద్, సునయనతో కలిసి ఓ ప్రాజెక్ట్ చేస్తుండగా.. వీరిమధ్య ప్రేమ పుట్టినట్లు తెలుస్తోంది. దీంతో తన బర్త్ డేన ఖాలిద్.. 'నా బ్యూటిఫుల్ బర్త్ డేకు విష్ చేసిన బ్యూటీకి థాంక్స్' అంటూ దుబాయ్‌లో చేతిలో చేయి వేసిన ఫొటోలు పంచుకున్నాడు. అలాగే సునయన కూడా మై లవ్ అంటూ ఇద్దరి ఫొటోలు పంచుకుంది. దీంతో ఫ్యాన్స్ క్యూట్ కపుల్ అంటూ కంగ్రాట్స్ చెప్తున్నారు. త్వరలో పెళ్లి జరుగుతుందనే ప్రచారం కూడా అవుతోంది. అయితే సునయనకు ఇది మొదటి పెళ్లి కాగా ఖాలిద్‌కు మాత్రం రెండోది. ఇప్పటికే 2024లో భార్య సల్మాతో విడాకులు తీసుకున్న అతనికి ఇద్దరు పిల్లలు కూడా.

# యూట్యూబర్‌తో యంగ్ హీరోయిన్ ప్రేమాయణం..



# ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే?

రాజు వెడ్స్ రాంబాయి' ఫేమ్ అఖిల్‌రాజ్, త్రిగుణ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'ఈషా' చిత్రం ఈ నెల 12న ప్రేక్షకుల ముందుకురానుంది. శ్రీనివాస్ మన్నె దర్శకుడు. నిర్మాతలు బన్నీ వాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. సోమవారం ట్రైలర్‌ను విడుదల చేశారు. 'మీరు ఊహించని చీకటి ప్రపంచం మరొకటి ఉంది' అనే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్.. హారర్ థ్రిల్లర్ అంశాలతో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగింది. దెయ్యాలు, ఆత్మలు లేవని బలంగా నమ్మే స్నేహితులకు ఎదురైన అనూహ్య సంఘటనలు, సవాళ్ల నేపథ్యంలో ట్రైలర్ ఆకట్టుకుంది. సైన్స్‌కు, అతీంద్రియశక్తులకు మధ్య సంఘర్షణ నేపథ్యంలో సాగే కథాంశమిదని ట్రైలర్‌ను బట్టి అర్థమవుతున్నది. 'ఆత్మలు ఉన్నాయని నిరూపిస్తే..' అనే డైలాగ్ సవాలు ఆ తర్వాత ఏం జరుగుతుందోననే ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేసింది. నమ్మకానికి, మూఢనమ్మకానికి మధ్య నడిచే సంఘర్షణ నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని మేకర్స్ తెలిపారు.



# తగ్గని మెరుపులు..

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని ముద్దుగుమ్మల్లో ఒకరు కియారా అద్వానీ . భరత్ అనే నేను, వినయ విధేయ రామ సినిమాలతో టాలీవుడ్‌లో మెరిసింది. హిందీలో వన్ ఆఫ్ ది లీడింగ్ భామల్లో ఒకరిగా కొనసాగుతున్న ఈ ముద్దుగుమ్మ తన కోస్టార్, బాలీవుడ్ యాక్టర్ సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కియారా-సిద్దార్థ్ కపుల్ ఈ ఏడాది జులై 15న పండంటి కూతురుకు స్వాగతం పలికారు. ప్రెగ్నెన్సీ, డెలివరీ కారణంగా చాలా కాలంగా మేకప్ వేసుకోని ఈ బ్యూటీ మళ్లీ కెమెరా ముందు ప్రత్యక్షమైంది. కియారా అద్వానీ ఆఫ్ షోల్డర్ షర్ట్, షార్ట్స్ లో షూటింగ్ లొకేషన్‌కు వచ్చింది. పొట్టి డ్రెస్‌లో హొయలు పోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ప్రస్తుతం కియారా అద్వానీ కన్నడ, ఇంగ్లీష్ బైలింగ్యువల్ డ్రామా టాక్సిక్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.కియారా అద్వానీ కూతురు పుట్టిన తర్వాత కూడా మునుపటిలా మెస్మరైజింగ్ లుక్‌లో కనిపిస్తున్న స్టిల్స్, విజువల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com